నేటి దినపత్రిక
# సూర్య
కర్నూలు | నంద్యాల
శనివారం | 24 ఫిబ్రవరి 2024 పేజీలు 8


సంజీవ్‌కుమార్


గుమ్మనూరు


డాక్టర్ సుధాకర్

- వాళ్ల మాటే శాసనం అనుకున్న వారికీ టికెట్లు అనుమానమే
- కొత్తగా ఎమ్మెల్యేలైన వారినీ పక్కన పెట్టేస్తున్న వైకాపా
- సీనియర్లకూ మొండి చెయ్యి
- గుమ్మనూరు స్థానంలో విరూపాక్షి
- కేశవరెడ్డి స్థానంలో బుట్టా రేణుక
- డాక్టర్ సుధాకర్ స్థానంలో డాక్టర్ ఆదిమూలపు సతీష్
- ఆర్థర్ స్థానంలో డాక్టర్ దారా సుధీర్
- సంజీవ్‌కుమార్ స్థానంలో గుమ్మనూరు... ఇద్దరూ పార్టీకి దూరమయ్యే పరిస్థితి
- హఫీజ్‌ఖాన్ స్థానంలో ప్రతిపాదనల్లోకి డాక్టర్ ఇలియాస్ బాషా

**కర్నూలు, మేజర్‌న్యూస్‌బ్యూరో :** రాబోయే ఎన్నికలు కొత్త చరిత్రను రాయబోతున్నాయి. రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీలకు ప్రాధాన్యత పెరిగిన నేపథ్యంలో ఆయా జిల్లాల్లో సొంత చరిత్ర ఉన్న కుటుంబాలు కూడా మిగతా 2లో


హఫీజ్‌ఖాన్

# కదులుతున్న రాజకీయ కుటుంబాల పీఠాలు


కేశవరెడ్డి


ఆర్థర్

## నగరాన్ని వీడని
# తాగునీటి కష్టాలు

- ఖాళీ అయిన సుంకేసుల రిజర్వాయర్
- మరో నెల రోజులకే ఎస్ఎస్ ట్యాంక్ నీళ్లు
- మరోసారి జీడీపీనే దిక్కు
- సోమవారం నుండి విడుదల చేయించుకునే దిశగా కెఎంసి అధికారులు

**కర్నూలు, మేజర్‌న్యూస్‌బ్యూరో :** రాష్ట్రంలో అతి పెద్ద నగరపాలక సంస్థల్లో ఒకటైన కర్నూలును తాగునీటి కష్టాలు వీడడం లేదు. నగరానికి తాగునీటిని అందించే సుంకేసుల రిజర్వాయర్ మిగతా 2లో


సుంకేసుల రిజర్వాయర్

## తాగునీటి కోసం దిగువ కాలువకు
# నీరు విడుదల

- సాగునీటికి మళ్లిస్తే చర్యలు తీసుకుంటామన్న బోర్డు అధికారులు

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** కర్ణాటక విజయనగర జిల్లా (హోస్పేట్ ) వద్ద ఉన్న తుంగభద్ర జలాశయం నుండి ఈ నెల 19వ తేదిన ఆంధ్రాకు తాగునీటి కోసం దిగువ కాలువకు బోర్డు అధికారులు నీటిని విడుదల చేశారు. ఆ నీరు శుక్రవారం హొళగుంద నాలువ సబ్ డివిజన్ పరధిలోకి చేరాయి. ఈ సారీ వర్షాభావ పరిస్థితులు నెలకొవడంతో జలాశయానికి నీరు చాలా తక్కువగా చేరడంవల్లా జలాశయంలో త్వరగా నీటిమట్టం తగ్గుముఖం పట్టింది. దాంతో ఒకే పంటకు నీటిని అందించి గత ఏడాది డిసెంబర్ నెలలో నీటిని నిలుపుదల చేశారు. నీటిని నిలుపుదల చేసిన తరవాత మళ్లి రెండు నెలలకు కర్నూల్ జిల్లా పశ్చిమ ప్రాంత వాసుల ప్రజలకు తాగునీటి మిగతా 2లో


తుంగభద్ర దిగువ కాలువకు చేరిన నీరు

## నరసింహారెడ్డి విగ్రహ ఏర్పాటు
## రాయలసీమ ప్రాంత ప్రజలు
# గర్వించదగ్గ విషయం

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** కర్నూలు విమానాశ్రయంలో మొదటి స్వాతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహం ఏర్పాటు చేయడం రాయలసీమ ప్రాంత ప్రజలు గర్వించదగ్గ విషయమని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ అన్నారు. శుక్రవారం ఓర్వకల్లు ఎయిర్‌పోర్టు పరిధిలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బుగ్గన రాజేంద్ర నాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలను కర్నూలు విమానాశ్రమం పరిధిలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చర్యలు చేపట్టి పూర్తి చేసిందన్నారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి బ్రిటీష్ వారితో చేసిన పోరాటం ఎనలేనిదన్నారు. వైఎస్సార్ రాష్ట్రాభివృద్ధి కోసం ఎంతో కృషి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, జేసీ నారపురెడ్డి మిగతా 2లో


విగ్రహాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

# నగరాన్ని వీడని తాగునీటి కష్టాలు

(మొదటిపేజీ తరువాయి)

దాదాపు ఖాళీ అయ్యింది. 1.2 టిఎంసిల నీటి నిల్వ సామర్థ్యం ఉన్న సుంకేసుల రిజర్వాయర్‌లో ప్రస్తుతం నీటి నిల్వలు 0.215 టిఎంసిలకు పడిపోయాయి. అలాగే 0.15 టిఎంసి సామర్థ్యం ఉన్న సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌లో 0.05 టిఎంసిలకు నీటి నిల్వలు తగ్గిపోయాయి. ఇక రాబోయే వేసవిని దాహార్తి తీర్చే ఏకైక వనరుగా నగరానికి 70 కిలోమీటర్ల దూరంలో ఉన్న గాజులదిన్నె రిజర్వాయర్ మాత్రమే కనిపిస్తోంది. 4.5 టిఎంసి సామర్థ్యం ఉన్న జీడీపీలో ప్రస్తుతం 1.535 టిఎంసిల నీరు నిల్వ ఉంది. సోమవారం నుండి కర్నూలు నగరానికి జీడీపీ నుండి నీటిని మళ్లించుకునేలా కెఎంసి అధికారులు ఏర్పాటు చేశారు. కర్నాటకలోని తుంగభద్ర డ్యాంలో మన వాటాలో మిగిలిపోయిన 2.5 టిఎంసిల నీటిని ఎల్‌ఎల్‌సి ద్వారా జీడీపీలోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. జీడీపీ నుండి డోన్ పట్టణానికి కూడా తాగునీరు ఇస్తున్నారు. గోనెగండ్ల మండలం కూడా జీడీపీపైనే ఆధారపడి ఉంది. కోడుమూరు నియోజకవర్గం లో పలు గ్రామాలు జీడీపీపైనే ఆధారపడి ఉన్నాయి. ప్రస్తుతం జీడీపీలో ఉన్న 1.535 టిఎంసిల నీటికి తుంగభద్ర డ్యాంలో మన వాటాలో మిగిలిపోయిన 2.5 టిఎంసిల నీటిని తీసుకురాగలిగితే రాబోయే వేసవిలో కర్నూలు, డోన్, గోనెగండ్ల, కోడుమూరు తదితర ప్రాంతాల్లో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా చూసుకోవచ్చు. ఇందులో ఏ మాత్రం మార్పులు జరిగినా కర్నూలు నగరంలోని 6 లక్షలకు పైగా జనాభాతోపాటు సుమారు 10 లక్షల మంది గొంతులు ఎండిపోవడం ఖాయం. ఇప్పటికే కర్నూలు నగరంలోని చివరి కాలనీలకు నీరు అందడం లేదు.

ఈ వర్షాకాలంలో వరుణ దేవుడు ముఖం చాటేసిన పరిస్థితిలో కర్నూలు నగరం మంచినీటి ఎద్దడి అంచుల దాకా వెళ్లి వచ్చింది. ఇక నీటి సమస్య తలెత్తడం ఖాయమన్న పరిస్థితులు నెలకొన్న రెండు సందర్భాల్లో కురిసిన వర్షాలు కొంత ఉపశమనం ఇచ్చాయి. గణేష్ ఉత్సవాల నాటికి కర్నూలు నగరమే తాగునీటి సమస్య అంచుల్లో ఉండింది. అప్పుడు సుంకేసుల రిజర్వాయర్ పై భాగాన కురిసిన వర్షాలతో సుంకేసుల రిజర్వాయర్‌లోకి వచ్చి చేరిన నీరు అటు గణేష్ ఉత్సవాలకు, ఇటు నగర ప్రజలకు నీటి కొరత లేకుండా చేసింది. ఆ తర్వాత రెండవ సారి కూడా కర్నూలు నగరం మంచినీటి ఎద్దడి ప్రమాదపు అంచుల దాకా వెళ్లింది. అప్పుడూ వరుణ దేవుడు కాపాడాడు. మరి ఇన్నాళ్ల తర్వాత మరోసారి మంచినీటి సమస్య కెఎంసి అధికారులకు ముచ్చెమటలు పట్టిస్తోంది. ఎన్నికలు ముంచుకొస్తున్న తరుణంలో మంచినీటి తద్దడి తలెత్తకుండా చూసుకోవడం అధికార పార్టీకి అవసరంగా మారగా, నీటి ఎద్దడి తలెత్తితే అది ప్రతిపక్షాలకు ఆయుధంగా ఇచ్చినట్లేనన్నది వివరించాల్సిన అవసరం లేనిది. కర్నూలు నగరం 2001లో తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొంది. ఆ సంవత్సరం తొలిసారిగా కర్నూలు నగరానికి గాజులదిన్నె ప్రాజెక్టు నుండి నీటిని మళ్లించారు. 2001లో కర్నూలు నగరపాలక సంస్థ మంచినీటి సరఫరా విభాగానికి కొన్ని రోజులు తాళం వేశారు. జీడీపీ నుండి నగరానికి నీటిని మళ్ళించు కునేందుకు కెఎంసి అధికారులు అప్పట్లో నానా కష్టాలు పడ్డారు. ఆ తర్వాత అడపాదడపా కర్నూలు నగరానికి మంచినీటి సమస్య తలెత్తినా జీడీపీ నుండి నీటిని మళ్ళించుకోవలసిన అవసరం రాలేదు. అయితే, ఎప్పుడైనా సమస్య తలెత్తే ప్రమాదాన్ని గుర్తించి జీడీపీ నుండి 70 కిలోమీటర్ల దూరంలోని కర్నూలు నగరం ఎస్ఎస్ ట్యాంక్ వరకు పైప్ లైన్ వేసుకోవాలన్న ప్రతిపాదన ఉండింది. అయితే, ఏ కారణంగానో అది అటకెక్కింది. పెరిగిపోతున్న కర్నూలు జనాభాకు అనుగుణంగా ప్రత్యామ్నాయాలపై దృష్టి సారించినా ఏ ఒక్కటి కార్యాచరణకు నోచుకోకపోవడం ఇప్పుడు శాపంగా మారింది.

తాజాగా నెలకొన్న పరిస్థితుల్లో సోమవారం నుండి జీడీపీ నీటిని విడుదల చేసుకోవడం ప్రారంభించినా ఆ నీరు ఎప్పటికి కర్నూలు ఎస్ఎస్ ట్యాంక్‌కు చేరడం ప్రారంభం అవుతుందన్నది చెప్పలేని పరిస్థితి. 70 కి లోమీటర్ల పొడవునా రైతులు తమ చివరి పంటలకు ఆ నీటిని మళ్లించుకునే అవకాశం ఉంది. అలాగే కొన్ని గ్రామాలు కూడా తాగునీటి కోసం ఆ నీటిని మళ్లించుకోవడం ఖాయం. వీటన్నిటిని కాదని కర్నూలు నగరానికి నీటిని తీసుకురావలసి ఉంటుంది. పోలీసు బందోబస్తుతో పాటు కెఎంసి ఇంజనీరింగ్ విభాగం కూడా 70 కిలోమీటర్ల పొడవునా కాపలా కాయాల్సి ఉంటుంది. మరి ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు కెఎంసి ఎలాంటి చర్యలు తీసుకుంటుందో చూడాలి. అలాగే నీటి విడుదలను నియంత్రించకపోతే కర్నూలు నగరానికి వేసవిలో తీవ్రమైన తాగునీటి కష్టాలు తప్పవని చెప్పడంలో అసత్యమేమీ లేదు.

---

తాగునీటి కోసం

# దిగువ కాలువకు నీరు విడుదల

(మొదటిపేజీ తరువాయి)

కోసం బోర్డు అధికారులు నీటిని విడుదల చేశారు.జిల్లా పరిధిలోని ప్రవహిస్తున్న కాలువ నీటిని సమ్మర్‌స్టోరేజ్ ట్యాంకులకు నింపుకోవాలని చెప్పారు.వచ్చే నెల మార్చి 10 వరకు నీటిని సరఫరా చేస్తున్నామన్నారు.నీటిని కేవలం తాగు నీటికి ఉపయోగించాలని కాలువలో సరఫరా అవుతున్న నీటిని పంటలకు మళ్లిస్తే రైతులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మైయిన్ కాలువలకు ఉన్న డిస్ట్రిబ్యూటరీలను మూసివేసి రైతులు పంటపొలాలకు మళ్లించుకుండా సిబ్బందితో గస్తి తిరుగుతున్నారు.కాలువలో ప్రవహిస్తున్న నీరు నేడు శనివారం 250 కిలో మీటర్ హనవాళు సెక్షన్‌కు చేరుతాయి.కాగ ప్రస్తుతం తుంగభద్ర జలాశయంలో 1587.45 అడుగుల నీటిమట్టం ఉంది.జలాశయానికి ఇన్‌ఫ్లో నిల్,అవుట్ ఫ్లో 763 క్యూసెక్స్ నీటిని కాలువలకు అందిస్తున్నారు.కెపాసిటి మైనస్ 9.073 టిఎంసిల నీటి నిల్వ ఉంది.

---

నరసింహారెడ్డి విగ్రహ ఏర్పాటు రాయలసీమ ప్రాంత ప్రజలు

# గర్వించదగ్గ విషయం

(మొదటిపేజీ తరువాయి)

మౌర్య, జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఎయిర్‌పోర్టు డైరెక్టర్ విద్యాసాగర్, గ్రీన్‌కో ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసులు, గ్రీన్‌కో డిప్యూటీ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసనాయుడు, ఓర్వకల్లు ఎంపిపి తిప్పన్న, జడ్పీటిసి రంగనాథ్‌గౌడ్, కాంట్రాక్టర్ బద్రీనాథ్, తహశీల్దార్ నటరాజ, ఎస్ఐ రాజారెడ్డి, వీఆర్వో శ్రీకృష్ణదేవరాయలు, సచివాలయాల జెసిఎస్ కన్వీనర్ లోటరీ బాష, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.


విగ్రహాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

---

# కదులుతున్న రాజకీయ కుటుంబాల పీఠాలు

(మొదటిపేజీ తరువాయి)

ప్రాధాన్యత కోల్పోయే పరిస్థితులు కనిపిస్తున్నాయి. సుదీర్ఘ రాజకీయ చరిత్ర ఉన్న కుటుంబాలు ఏది చెబితే అదే శాసనం అన్న పరిస్థితి ఉన్న కర్నూలు జిల్లాలో కూడా ఆయా కుటుంబాల రాజకీయ పీఠాలు కదిలిపోతున్నాయి. కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన వారిలో చాలా మంది ఈ ఎన్నికల తర్వాత రాజకీయ చిత్రపటంలో కనిపించక పోవచ్చునేమోనన్న అనుమానం ఉంది. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఆయా నియోజకవర్గాల్లో అభ్యర్థులు ఎవరు అనే దానిపై ఏనాడూ అనుమానం కాసింతైనా కనిపించేది కాదు. కానీ 2024 ఎన్నికలు మాత్రం అలాంటి స్పష్టతకు దూరంగా జరగబోతున్నాయి. అధికార వైసీపీ కావచ్చు, ప్రతిపక్ష తెదేపా కావచ్చు ఎక్కడ ఎవరికి టికెట్లు ఇస్తాయన్న దానిపై స్పష్టత కరవైంది. ఆయా పార్టీల అధినాయకుల మదిలో ఏముందన్నది స్పష్టంగా బయటకు రావడం లేదు. ఇది సుదీర్ఘ రాజకీయానుభవం ఉన్న కుటుంబాలకు కంట్లో నలుసుగా మారగా, కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన వారికి పిచ్చెక్కిస్తోంది. ఐదేళ్లు ఎన్ని కష్టాలు పడ్డా ఎన్నికల ముంగిట్లోకి వచ్చేసరికి టికెట్ వస్తుందా? రాదా? అన్న ప్రశ్నలు అయోమయాన్ని సృష్టిస్తున్నాయి.

అధికార వైకాపా ఇప్పటికే పలు చోట్ల నియోజకవర్గ ఇంఛార్జ్‌లను మారుస్తూ నిర్ణయం తీసుకుంది. ఇది ఆ పార్టీలో తీవ్ర అసమ్మతిని సృష్టించింది. ఇప్పటికే రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం దాదాపు ఆ పార్టీకి దూరమయ్యే పరిస్థితిలో ఉండగా, కర్నూలు ఎంపి సంజీవ్‌కుమార్ పార్టీకి, పదవికి కూడా రాజీనామా చేశారు. ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గాలైన కోడుమూరులో తాజా సిట్టింగ్ ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ స్థానంలో డాక్టర్ ఆదిమూలపు సతీష్ పేరును వైసీపీ తెరపైకి తీసుకువచ్చింది. మరోవైపు నందికొట్కూరు ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న ఆర్థర్‌ను కాదని డాక్టర్ దారా సుధీర్‌ను ఆ నియోజకవర్గ ఇంఛార్జ్‌గా నియమించింది వైసీపీ. రాష్ట్ర మంత్రి గుమ్మనూరు జయరాంను కర్నూలు ఎంపి స్థానానికి ఇంఛార్జ్‌గా నియమించిన వైసీపీ ఆలూరులో గుమ్మనూరు ప్రత్యర్థి విరూపాక్షికి ఇంఛార్జ్ బాధ్యతలు అప్పగించింది. కర్నూలు ఎంపి సంజీవ్‌కుమార్ స్థానంలో గుమ్మనూరును నియమించింది. ఈ ఇద్దరూ పార్టీ అధిష్ఠానం తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సంజీవ్‌కుమార్ ఇప్పటికే బహిరంగంగానే అధిష్ఠానం తీరును తప్పు పడుతోండగా, గుమ్మనూరు గుమ్మనంగా పార్టీ మారేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. సంజీవ్‌కుమార్ కూడా తెదేపాలో చేరేందుకు అంతా సిద్ధం చేసుకున్నారు. ఎమ్మిగనూరులో సీనియర్ రాజకీయ వేత్తగా గుర్తింపు తెచ్చుకుని ఓటమెరుగని ఎర్రకోట కేశవరెడ్డికి టికెట్ నిరాకరించింది వైసీపీ. ఆయన స్థానంలో బుట్టా రేణుకను నియోజకవర్గ పార్టీ ఇంఛార్జ్‌గా నియమించింది. ప్రస్తుతం ఎర్రకోట బుట్టాతో కలిసి ప్రయాణం చేస్తున్నా ఎప్పుడైనా ఏమైనా జరగవచ్చునన్న అనుమానలైతే ఉన్నాయి.


బుట్టా రేణుక


డాక్టర్ ఆదిమూలపు సతీష్


విరూపాక్షి


డాక్టర్ ఇలియాస్


దారా సుధీర్

**అంపశయ్యపై హఫీజ్‌ఖాన్ భవిష్యత్తు**

కర్నూలు నియోజకవర్గం నుండి కొత్తగా బరిలోకి దిగి గత ఎన్నికల్లో గెలిచిన హఫీజ్ ఖాన్ భవిష్యత్తును పార్టీ అధిష్ఠానం అంపశయ్యపైకి చేర్చింది. 2024 ఎన్నికల్లో ఆయనకు టికెట్ ఇవ్వడం అసాధ్యమని ముందు నుండీ వార్తలు వస్తున్నా చివరకు తనకే టికెట్ వస్తుందన్న విశ్వాసంతో ఆయన ఉన్నారు. అయితే, గురువారం అధిష్ఠానం ఆయనకు స్పష్టత ఇచ్చిందని అంటున్నారు. రాబోయే ఎన్నికల్లో ఆయనకు టికెట్ ఇవ్వడం కుదరదని నిర్మొహమాటంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చెప్పినట్లు వార్తలు వస్తున్నాయి. కుటుంబంతో కలిసి జగన్‌ను కలిసి హఫీజ్‌ఖాన్ మరోమారు తనకు కర్నూలు నుండి పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరినట్లు తెలుస్తోండగా, అధిష్ఠానం మాత్రం కర్నూలు మెడికల్ కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న డాక్టర్ ఇలియాస్ బాషా పేరును ప్రతిపాదనల్లోకి తీసుకువచ్చింది. హఫీజ్‌ఖాన్‌కు టికెట్ ఇస్తే ఎస్వీ మోహన్‌రెడ్డి కుటుంబం సహకరించదని చెబుతున్న వైసీపీ అధిష్ఠానం అందుకే కొత్త వారికి టికెట్ ఇవ్వాలని నిర్ణయించినట్లు చెబుతున్నట్లు తెలుస్తోంది. కర్నూలు టికెట్ తనకే ఆశిస్తున్న ఎస్వీ మోహన్‌రెడ్డి హఫీజ్‌ఖాన్‌కే కాదు ఎవరికి టికెట్ ఇచ్చినా సహకరిస్తారా? అని ఆ పార్టీ వర్గాలు ప్రశ్నిస్తున్నాయి. గురువారం హఫీజ్‌ఖాన్‌తో కలిసి డాక్టర్ ఇలియాస్ బాషా ముఖ్యమంత్రిని కలిసారు. ఆ సందర్భంలో టికెట్ ఇస్తే పోటీ చేసేందుకు తాను సిద్ధమని చెప్పినట్లు విశ్వసనీయ సమాచారం. పత్తికొండ నియోజకవర్గానికి చెందిన ఇలియాస్‌బాషా ఇంటర్మీడియట్ వరకు పత్తికొండలోనే చదువుకున్నారు. ఎంబిబిఎస్ పూర్తయిన తర్వాత దేవనకొండ పిహెచ్‌సిలో ఐదున్నర సంవత్సరాలపాటు పని చేశారు. ఆ తర్వాత ఆర్థోపెడిక్స్ విభాగంలో కర్నూలు మెడికల్ కళాశాలలో 2006లో ఎంఎస్‌లో చేరిన ఆయన చదువు పూర్తయిన తర్వాత ఇక్కడే స్థిరపడ్డారు. హఠాత్తుగా ఆయన పేరు కర్నూలు ఎమ్మెల్యేగా వైసీపీ అధిష్ఠానం తెరమీదకు తీసుకువచ్చింది. రాజకీయ కుటుంబ నేపథ్యం ఏమీ లేకపోయినా డాక్టర్ ఇలియాస్ బాషా పేరును వైసీపీ ఎంచుకోవడం సర్వేలతోనే సాధ్యమైనట్లు తెలుస్తోంది. అధికార వైసీపీ వేస్తున్న అడుగులు రాజకీయంగా పెను సంచలనాన్నే సృష్టిస్తున్నాయి. 2019 ఎన్నికల్లో క్లీన్‌స్వీప్ చేసిన వైకాపా 2024 ఎన్నికల్లో అభ్యర్థులను మార్చి ఆనాటి ఫలితాలను దక్కించుకుంటుందా? చూడాలి.

# చర్చలతో కాలయాపన చేస్తున్న ప్రభుత్వం.. ఏపీటీఎఫ్


నగిరి శ్రీనివాసులకు నోటీసులు ఇస్తున్న మూడవ పట్టణ పోలీసులు

**నంద్యాల టౌన్,మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం గ్రూప్ఆఫ్‌మినిస్టర్స్‌తో ఏర్పాటు చేసిన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో ఉద్యోగ, ఉపాధ్యాయ డిమాండ్లపై సానుకూలంగా స్పందించకుండా కాలయాపన చేస్తుందని ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నగిరి. శ్రీనివాసులు నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి కె. సాంబశివుడు పేర్కొన్నారు. ఈ నెల 27వ తేదీన ఏపీ జెఏసి ఏర్పాటు చేసిన చలో విజయవాడ కార్యక్రమంలో పాల్గొనకూడదని అలా పాల్గొంటే చర్యలు తీసుకుంటామని రాష్ట్ర కార్యదర్శి నగిరి శ్రీనివాసులకు నంద్యాల మూడవ పట్టణ పోలీసులు అలాగే గడివేముల మండల పోలీసులు శుక్రవారం నోటీసులు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024 సెప్టెంబర్ 1 వ తేదీ నోటిఫికేషన్ ద్వారా నియామక పొందిన వారికి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, పీఆర్సీ ఆలస్యం అవుతున్నందున 30 శాతం మధ్యంతర భృతి చెల్లించాలని, పెండింగ్లో ఉన్న డిఏ లు మరియుడి.ఏ. బకాయిలు ,అలాగే ఉపాధ్యాయ, ఉద్యోగులకు చెల్లించాల్సిన 20 వేల కోట్ల ఆర్థిక బకాయిలను తక్షణమే చెల్లించాలని, సీపీఎస్, జీపీయస్, లను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాలు జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా ప్రభుత్వం సమస్యల పరిష్కారం పట్ల దాటవేత ధోరణిలో వ్యవహరించిందని, అలాంటప్పుడు సమావేశాలు ఏర్పాటు చేయడం ఎందుకని వారన్నారు. ఈనెల 27 తేదీన ఏపీ జెఏసి శాంతియుతంగా విజయవాడలో నిరసన కార్యక్రమం చేపడితే ఉపాధ్యాయులు వెళ్లకూడదని నోటీసులు ఇవ్వడం బాధాకరమని, ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన వ్యక్తం చేసే హక్కు ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలకు ఉందని వారన్నారు. ప్రభుత్వ అనుసరిస్తున్న ఉపాధ్యాయ, ఉద్యోగ వ్యతిరేక విధానాలను ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ 1938 పక్షాన ఖండిస్తున్నామని వారు తెలిపారు. కార్యక్రమంలో మానపాటి రవి , పుల్లయ్య, మునిస్వామి, పవన్ కుమార్, వెంకటరమణ, వెంకటేశ్వర్లు, గోపాలరావు, మద్దిలేటి పాల్గొన్నారు.

# కంబళదిన్నేలో కర్నాటక మద్యం కంపు..

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పరిధిలోని కంబళదిన్నే గ్రామంలో ప్రజలకు మంచి నీళ్లెయిన దొరకడం లేదు కాని కర్నాటక మద్యం (టెట్రా ప్యాకెట్లు) విక్రయాలు మాత్రం జోరుగా కొనసాగుతున్నా సెబ్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని గ్రామంలో పలు విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా కొంత మంది మద్యం విక్రయదారులు కలిసి కర్నాటక మద్యం బాక్సులను గ్రామంలోకి అక్రమంగా చేరవేస్తూ అక్కడ నుండి గ్రామం చుట్టూ ప్రక్కల ఉన్న ప్రాంతాలకు మద్యం బాక్సలను విక్ర యిస్తు సోమ్ము చేసుకుంటున్నారు. అలాగే గ్రామంలో ఐదారు మంది వ్యక్తులు కలసి మద్యం ప్రియులకు అధిక రేట్లకు అమ్ముతు న్నా సెబ్ పోలీసులు నెలనెలా మామూళ్లు తీసుకుని వెళ్లి పోతున్నారన్నా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అలాగునే పోద్దుగుంకితే చాలు మద్యం సేవించే వారు మద్యం విక్రయదారుల ఇళ్లు ముందు వాలి పోతున్నట్లు సమాచారం. అదే విధంగా మద్యం మత్తు లో ఉన్న కొందరు వ్యక్తులు రాత్రి వేళల్లో ఈలలు కేకలు వేస్తూ రోడ్డు పై తిరిగిడం వల్ల మహిళలు భయభ్రాంతులకు గురవుతున్నా మని వాపోతున్నారు. జిల్లా స్థాయి సెబ్ అధికారులు మద్యం వ్యాపారులు పై దాడులు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.. అని సమచారం కింద స్థాయి సెబ్ సిబ్బందికి సమాచారం తెలిసిన వెంటనే సెబ్ పోలీసులు ముందే మద్యం విక్రయాదారులకు సమాచారం ఇవ్వడంతో వారు అక్కడ నుండి వెళ్లిపోతున్నారు. అనంతరం సెబ్ అధికారులు వెళ్లిన మరుక్షణమే తమతమ వ్యాపారులు యధావిధిగా కొనసాగుతుందని మరికొంత మంది అంటున్నారు. గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయాలు కొనసాగిస్తూన వారిపై జిల్లా సెబ్ అధికారులు దాడులు నిర్వహించి అక్రమ మద్యానికి అడ్డుకట్ట వేసి కంబళదిన్నే గ్రామాన్ని మద్యం రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని పలువురు గ్రామస్తులు. మహిళలు కోరుతున్నారు.

# రాబోయే ఎన్నికల్లో వైకాపా విజయం ఖాయం

**– సీఎం జగన్‌ను మళ్లీ ఆదరించండి – ఎమ్మెల్యే శ్రీదేవమ్మ**

**తుగ్గలి, మేజర్‌న్యూస్ :** అభివృద్ధి, సంక్షేమ పాలన అందిస్తున్న సీఎం వైఎస్.జగన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే శ్రీదేవమ్మ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రాతన గ్రామంలో రూ. 2కోట్లతో చేపట్టిన గ్రామ సచివాలయ భవనం, రైతు భరోసా కేంద్రం, హెల్త్ క్లినిక్ సెంటర్, సిమెంట్ రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు ఆర్‌వి.మోహన్‌రెడ్డి, ఉమామహేశ్వరరెడ్డి, సర్పంచ్ రాజప్ప, కో–ఆప్షన్ సభ్యులు చాంద్‌బాష, ఎంపీటీసీ శ్రీదేవిలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవమ్మ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను వారి గ్రామాల్లోనే పరిష్కరించుకునేందుకు గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, హెల్త్ క్లీనిక్‌లను నిర్మించి ఆ కేంద్రాల్లో పనిచేసేందుకు ఉద్యోగులను నియమించడం జరిగిందన్నారు. గ్రామాల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. మళ్లీ సీఎం జగన్‌ను ప్రజలు ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ గోపాల్, పంచాయతీకార్యదర్శి శివ, వీఆర్వో నాగేంద్ర, హెల్త్ కార్యదర్శి శ్రీదేవి, మైనార్టీ డైరెక్టర్ టిఎండిహుసేని, జడ్పీటీసీ పులికొండనాయక్, వైస్ ఎంపీపీలు మల్లికార్జునరెడ్డి, నాగప్ప, సహకార సంఘం అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తమ్మారెడ్డి కుమారుడు తుగ్గలి శ్రీనివాస్‌రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ జిట్ట నగేష్‌యాదవ్, సచివాలయ మండల కన్వీనర్ హనుమంతు, వైసీపీ నాయకులు ఎర్రగుడి రామచంద్రరెడ్డి, జగన్నాథ్‌రెడ్డి, తుగ్గలి చంద్రశేఖర్‌రెడ్డి, నాగభూషణ్‌రెడ్డి, రాంకొండ సుధాకర్‌రెడ్డి, అమర్నాథ్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, వడ్డే వెంకటరాముడు, బాటతాండ రామునాయక్, రాతన బసవరాజు పాల్గొన్నారు.


అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీదేవమ్మ

# రైతు కుటుంబాన్ని ఆదుకోవాలి

**పత్తికొండ టౌన్, మేజర్ న్యూస్ :** రైతాంగ ఉద్యమంలో మృతి చెందిన యువరైతు శుభకరన్ సింగ్ కుటుంబాన్ని ఆదుకోవాలని ఏపి రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రామచంద్రయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం ఏపి రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక చదువుల రామయ్య భవనం నుండి మోడీ దిష్టి బొమ్మను ఊరేగుస్తూ, నాలుగు స్తంభాల కూడలి వద్ద దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తాము పండించిన పంటలకు కనీస మద్దతు ధరకు చట్టపరమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. డాక్టర్ స్వామినాథన్ కమీషన్ సిఫార్సు అమలు చేయాలని, రైతు పంట రుణాలను మాఫీ చేయాలన్నారు. రైతాంగ ఉద్యమంలో మృతి చెందిన యువ రైతు కుటుంబాన్ని కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు. అనంతరం ఏపి రైతు సంఘం జిల్లా నాయకులు రంగారెడ్డి, దస్తగిరి ఆధ్వర్యంలో నాలుగు స్తంభాల కూడలి వద్ద కొవ్వొత్తులతో నిరసన చేశారు. ఈ కార్యక్రమంలో ఏపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాజాసాహెబ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నభీ రసూల్, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి, సీపీఐ జిల్లా సమితి సభ్యులు గురుదాస్, కారన్న, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షులు వెంకట రాముడు, నాయకులు నెట్టికంతయ్య, మాదన్న, రాజప్ప, అల్తాఫ్, పెద్ద ముని, గిడ్డయ్య గౌడు, నాగిరెడ్డి, ఉరుకుందు, రైతు సంఘం మండల అధ్యక్షుడు రాముడు, సీఐటీయ నాయకులు వెంకటేశ్వరరెడ్డి,మధుబాబు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి నరసన్న, అధ్యక్షులు బుజులు శిఖామణి తదితరులు పాల్గొన్నారు.



# టిడిపి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న తెలుగుయువత నాయకులు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్:** వచ్చే సార్వత్రిక ఎన్నికలలో టీడీపీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని మండల తెలుగుయువత అధ్యక్షుడు రంగస్వామినాయుడు, ఉపాధ్యక్షుడు ఐరన్బండ మల్లాబాషా, ప్రధాన కార్యదర్శి పూజారి లక్ష్మికాంతస్వామి అన్నారు. శుక్రవారం మండల టీడీపీ కార్యలయం నందు తెలుగుయువత కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త ప్రతి గ్రామంలో టీడీపీ పాలనలో జరిగి అభివృద్ధిని తెలుపుతూ వైసీపీ పాలనలో జరిగి అరాచకాలను ప్రజలకు వివరిం చాలని కోరారు. అలాగే బీసీ, ఎస్సీ, ఎస్టీలకు జగన్ పాలనలో జరిగి అన్యాయంను, నిరుద్యోగులకు కలిగిన నష్టం ను వారికి తెలపాలన్నారు. ఇప్పటి నుంచే ప్రతి కార్యకర్త సైన్నికునిలా పనిచేసి టీడీపీ ఎన్నికలలో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునిస్వామి, రామకృష్ణ హరికృష్ణ తెలుగుయువత నాయకులు పాల్గొన్నారు.

# ఈనెల 29న దివ్యాంగుల సింహ గర్జన

**గోనెగండ్ల,మేజర్ న్యూస్:** ఈనెల 29వ తేదీన దివ్యాంగుల హక్కుల సాధనకై,డిమాండ్ల సాధనకై చేపట్టిన కర్నూలులో జరిగే దివ్యాంగుల సింహం గర్జన సభకు ప్రతి ఒక్కరు విచ్చేసి జయప్రదం చేయాలని గోనెగండ్ల దివ్యాంగులు కోరారు. ఈ మేరకు శుక్రవారం నాడు మండల కేంద్రమైన గోనెగండ్లలో దివ్యాంగుల సింహ గర్జన సభకు సంబంధించిన కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా దివ్యాంగులు మాట్లాడుతూ దివ్యాంగుల హక్కులను, డిమాండ్లను పోరాడి నెరవేర్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందని, ఇందుకోసం ప్రతి దివ్యాంగుడు ఈనెల 29 న కర్నూల్ లో జరిగే దివ్యాంగుల సింహ గర్జన సభకు విచ్చేసి సభను జయప్రదం చేయాలని కోరారు. సభా ప్రాంగణం వద్ద ఉచిత భోజనం వసతి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వికలాంగులు రాముడు, రంగన్న, నరసింహుడు,రంగేష్,గోవిందు సన్నప్ప,భాష,వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# గడివేముల తహశీల్దార్‌గా జమానుల్లాఖాన్


నూతన తహశీల్దార్ జమానుల్లాఖాన్

**గడివేముల, మేజర్‌న్యూస్ :** ఎన్నికల బదిలీల్లో భాగంగా గడివేములలో పనిచేస్తున్న తహసిల్దార్ శ్రీనివాసులు గత 15 రోజుల క్రితం చిత్తూరు జిల్లాకు బదిలీ కాగా, ఆయన స్థానంలో పులివెందుల నియోజకవర్గం లింగాల మండలంలో పనిచేస్తున్న టి.ఆర్. జమానుల్లాఖాన్ గడివేముల మండలానికి తహసిల్దార్‌గా బదిలీ అయ్యారు. శుక్రవారం నాడు కార్యాలయంలో తహసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల విధుల్లో భాగంగా ఇక్కడికి బదిలీ అయినట్లు ఈ సందర్భంగా తహసిల్దార్ తెలియజేశారు. ఈయన స్వస్థలం అనంతపురం జిల్లా.

# పాముకాటుతో వలస కూలీ మృతి



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పరిధిలోని బసలదోడ్డి గ్రామానికి చెందిన బంగారయ్య వయస్సు (35)అనే వ్యక్తి పాము కాటువేయడంతోవలస కూలీ శుక్రవారం మృతి చెందాడు. మృతుని భార్య హనుమంతమ్మ కుటుంబ సభ్యులు. గ్రామస్తుల అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. బసలదోడ్డి గ్రామానికి చెందిన బంగారయ్య తన కుటుంబ సభ్యులతో కలిసి గత నెల రోజుల క్రితం పత్తి మిరపకాయ కోతకోయాడానికి గుంటూరు జిల్లాకు వలస వెళ్ళడాని వారు తెలిపారు. అయితే అతడు పోలంలో మిరపకాయలు కొత కోస్తుండగా పాము కాటు వేయడంతో అక్కడే చికిత్స చేయించడం జరిగిందని వరన్నారు. అయితే రోగం నయం కాకపోవడంతో వెంటనే మూడు రోజుల క్రితం కర్నూలు జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ కోలుకో లేక శుక్రవారం మృతి చెందాడని మృతినికి భార్య. ముగ్గురు పిల్లలు సంతానం కల్గి ఉన్నట్లు తెలిపారు.

# మార్చి 3న పల్స్ పోలియో కార్యక్రమం

**బనగానపల్లెరూరల్,న్యూస్:** మార్చి 3వ తేదీ ఆదివారంనాడు పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శివశంకరుడు అన్నారు. శుక్రవారంనాడు స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ భవనం నందు డాక్టర్ శివశంకరుడు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 0 నుండి 5సంవత్సరాలలోపు పిల్లందరికీ పోలియో చుక్కలు వేసి పోలియోరహిత సమాజంగా మార్చాలని సూచించారు. అదే విధంగా ఆశా వర్కర్లు, అంగన్‌వాడి కార్యకర్తలు ప్రతి ఇంటిని సందర్శించి 5సంవత్సరాలలోపు పిల్లలు ఎంత మంది ఉన్నారని తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సోహెల్‌బాబు, ఎంపీహెచ్‌ఈవో వెంకటేశ్వర్లు, ఎం.ఎల్.హెచ్‌పీలు, సిడిపివో, అంగన్‌వాడి సూపర్‌వైజర్లు, ఎ.ఎన్.ఎంలు పాల్గొన్నారు.



సూర్య

శనివారం 24 ఫిబ్రవరి 2024

## పాత పెన్షన్ విధానాన్ని మేనిఫెస్టోలో చేర్పించాలి..



బీవీకి వినతిపత్రాన్ని అందజేస్తున్న యుటీఎఫ్ నాయకులు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** రాబోయే ఎన్నికల్లో టీడీపీ ప్రకటించబోయే మేనిఫెస్టోలో పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామనే హామీని మేనిఫెస్టోలో చేర్చే విధంగా రాష్ట్ర నాయకత్వంపై ఒత్తిడి తీసుకురావాలని టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి బి.వి. జయనాగేశ్వర రెడ్డికి యుటిఎఫ్ డివిజన్‌శాఖ ఆధ్వర్యంలోయుటిఎఫ్ నాయకులు నాగమణి,దావీదు, ఎల్లప్ప, నరసింహులు ఆధ్వర్యంలో100మంది యుటిఎఫ్ నాయకులు, కార్యకర్తలతో కలిసి వినతిపత్రం అందించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి సంతకం చేసే విధంగా తెలుగుదేశం పార్టీ ప్రకటించాలని వారు కోరారు. ఏ రాజకీయ పార్టీ అయితే పాత పెన్షన్ పునరుద్ధరిస్తామని హామీ ఇస్తుందో వారికే రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులందరూ ఓట్ ఫర్ ఓపిఎస్ అనే నినాదం ద్వారా మద్దతు పలుకుతామని తెలిపారు. బీవీ మాట్లాడుతూ.. ఖచ్చితంగా ఉద్యోగుల న్యాయబద్ధమైన సమస్యల పరిష్కారం కోసం టిడిపి పార్టీ ఎప్పుడూ ముందుంటుందని, పాత పెన్షన్ పునరుద్ధరణకు చర్యలు తీసుకునే విధంగా రాష్ట్ర నాయకత్వంపై ఒత్తిడి తీసుకువస్తామనితెలిపారు. ఈకార్యక్రమంలోకౌలన్న, రామాంజినేయులు,అన్ని రాజు,అబ్దుల్ లతీఫ్,చంద్రపాల్, యస్.ప్రసాద్, గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి



రోగులకు కిట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని మాయలూరూ పి. హెచ్.సి డాక్టర్ కెనడి ఎన్నారు శుక్రవారం 5 వ సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ రకాలకు సంబంధించిన డాక్టర్లు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కెనడి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాల న్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఆరోగ్యంగా జీవించవచ్చు అన్నారు. కంటికి సంబంధించిన వ్యాధులను బి.పి., సుగర్ వంటి వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అస్రఫ్, పంచాయితీ కార్యద ర్శి గోపీనాథ్ యాదవ్, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## క్రిష్ణగిరి కస్తూరిబా పాఠశాలను సందర్శించిన జి.సి.డి.ఓ



**క్రిష్ణగిరి,మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన క్రిష్ణగిరి కస్తూరిబా పాఠశాలను జి.సి.డి.ఓ సునీత శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,ఈ ఏడాది నిర్వహించే పదవ తరగతి ,ఇంటర్ పరీక్షలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. విద్యార్థినీలు పంచతంత్రను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆమె తెలిపారు. అలాగే ఈ సంవత్సరం 8వ తరగతి విద్యార్థినీలకు అందజేసిన ట్యాబులను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జ్ ప్రిన్సిపాల్ కృష్ణవేణి ,రాధమ్మ,సి.ఆర్.టిలు ,పిజిటీలు పాల్గొన్నారు.

## మహనీయుల త్యాగాలు మరువలేనివి ..

**ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్**



**డోన్ ,మేజర్ న్యూస్:** జాతి కోసం చేసిన మహనీయుల త్యాగాలను మరువలేమని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ అన్నారు. శుక్రవారం డోన్ పట్టణంలోని కొత్త బస్టాండ్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని బుగ్గన ఆవిష్కరించారు. అనంతరం ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులతో కలిసి పాదయాత్రగా పాత బస్టాండ్ చేరుకున్న బుగ్గన నూతనంగా ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్ముల ఆశయాలను భావితరాలు ఆదర్శం గాతీసుకొని జీవితంలో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ ,మున్సిపల్ వైస్ చైర్మన్ హరికిషన్, జాకీర్ హుస్సేన్ పట్టణ కౌన్సిలర్లు, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ కళాశాల గుర్తింపు రద్దు చేయాలి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** ఫీజుల పేరుతో విద్యార్థులను మానసికంగా ఒత్తిడికి గురిచసి విద్యార్థుల ప్రాణాలను తీస్తున్న ఎస్ఆర్ జూనియర్ కళాశాల గుర్తింపును రద్దు చేసి యాజమాన్యంను వెంటనే రిమాండ్‌కు తరలించాలని యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర కన్వీనర్ ఉదయ్‌కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలోని ఇంటర్మీడియట్ ప్రాంతీయ కార్యాలయంలో ఆర్ఐఓ గురువయ్యశెట్టికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ ఇర్ఫాన్ మృతికి కారణమైన కళాశాల గుర్తింపు రద్దు చేసి ఆ కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. లేని పక్షంలో ఉద్యమాలను చేపడతామన్నారు.

## వైఎస్సార్సీపీ పార్టీని బి.వై.రామయ్య,రామసుబ్బారెడ్డిలు భ్రష్టు పట్టిస్తున్నారు..

**తమకు గుర్తింపు లేదంటూ వైసిపి పార్టీకి రాజీనామా చేసిన మంత్రి అనుచరులు..**



**ఆలూరు,మేజర్ న్యూస్:** ఆలూరు నియోజకవర్గంలో మంత్రి జయరాం అనుచరులుగా గుర్తింపుబడ్డ కొంతమంది వైసిపి నాయకులు,సచివాలయ కన్వీనర్లు వీరేష్,హనుమయ్య,బొగ్గుల ఈరన్న,భీరప్ప,రంగనాథ్, మల్లేష్, వెంకటేష్, కిష్టప్ప,గోవిందు,దిబ్బలింగ, లింగప్ప,సహదేవుడు, వార్డు మెంబర్ శ్రీనివాసులు పలువురు వైసిపికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. మంత్రి జయరాంకు ఎంఎల్ఏ టికెట్ కేటాయించలేదని జగనన్నను నమ్ముకున్న జయరాంకు సరైన గుర్తింపు ఇవ్వడం లేదన్నారు. జగనన్నను అల్లా,సాయి, ఏసులతో పోల్చిన జయరాంను గుర్తించకపోవడం భాదగా ఉందన్నారు. అలాగే జిల్లా అధ్యక్షులు బి.వై.రామయ్య, జిల్లా కో ఆర్డినేటర్ రామసుబ్బారెడ్డిలు ఆలూరులో మకాం వేసి తప్పుడు సర్వేలు చేస్తున్నారని వారు ఆలూరును భ్రష్టు పట్టిస్తున్నారని జగనన్న ఇది గుర్తించినా జయరాంకు న్యాయం చేయలేకపోయారని ఆయనకే న్యాయం చేయలేకపోయిన జగన్ తమకు ఏమి న్యాయం చేస్తారని అందుకే పార్టీకి రాజీనామా చేస్తున్నామని అన్నారు. అయితే మంత్రి వైసిపి పార్టీని వీడకముందే ఆయన దగ్గర ఉన్న నాయకులు కూడా పార్టీకి రాజీనామా చేయడంతో జయరాం ఒంటరిగా మిగిలిపోయారు. ఇప్పటికే ఆలూరు నియోజకవర్గంలో చాలా మంది వైసిపి నాయకులు ఆలూరు ఇంచార్జి విరుపాక్షి నాయకత్వంలో చేరగా ఉన్న కొంతమంది పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ వైపు చూస్తున్నట్లు తెలుస్తుంది. అయితే ఇంతవరకు ఒక్క వైసిపి సర్పంచ్,ఎంపిటిసి,జడ్పిటిసి కూడా మంత్రి కోసం రాజీనామా చేయకపోవడం విడ్డూరం..

## త్రాగునీటి సమస్యపై స్పందించకపోతే ధర్నా చేస్తాం

**భూమా అఖిలప్రియ ఇంటింటి ప్రచారం**



భూమా అఖిలప్రియ దంపతులకు స్వాగతం పలుకుతున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ మున్సిపాలిటీలో త్రాగునీటి సమస్య పరిష్కారం పై మున్సిపల్ కమిషనర్ స్పందించకపోతే కార్యాలయం ఎదుట ధర్నా చేస్తానని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ హెచ్చరించారు. శుక్రవారంభవిష్యత్తు గ్యారెంటీలో భాగంగా పాలసాగరం, ఎంవి నగర్‌లో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా భూమా అఖిలప్రియ భార్గవ్ రామ్ దంపతులకు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె ఇంటింటికి వెళ్లి తెదేపా, జనసేన ఉమ్మడి మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. మన భవిష్యత్తు బాగుండాలంటే ఉమ్మడి టిడిపి, జనసేన ప్రభుత్వం అధికారంలోకి రావాలని ఆమె ప్రజలను కోరారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి సమస్య కొన్ని కాలనీలలో తలెత్తిందని ఈ విషయంపై మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని శనివారంలోగా సమస్య పరిష్కారంపై కమిషనర్ స్పందించకపోతే కార్యాలయం ఎదుట ధర్నా చేస్తారని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ హుస్సేన్ బాషా, మాజి జెడ్పిటిసి చాంద్బాషా, నన్నే బాయ్ గారి జిలాని, నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.

## రియల్ ఎస్టేట్ దందా కోసమే మున్సిపల్ కార్యాలయం మార్పు



**నందికొట్కూరు, మేజర్‌న్యూస్ :** వైసీపీ నాయకులు తమ రియల్ ఎస్టేట్ దందా కోసమే మున్సిపల్ కార్యాలయం మార్పుకు శ్రీకారం చుట్టారని నంద్యాల పార్లమెంటు టీడీపీ సమన్వయకర్త మాండ్ర శివానందరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందికొట్కూరు నడిబొడ్డున ప్రజలకు అందుబాటులో ఉనున మున్సిపల్ కార్యాలయాన్ని ఎక్కడో ఊరు చివర ఏర్పాటు చేసేందుకు భూమిపూజా చేశారని, ఇది కేవలం వారి స్వలాభం కోసమేనన్నారు. ప్రజలుకు మేలు చేసేందుకు కాదన్నారు. అక్కడ వారి భూములను అమ్ముకునేందుకే అని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్నారనే విలేఖరులపై దాడులు చేయడం సిగ్గు చేటన్నారు. ఈ మధ్యకాలంలో మాండ్ర శివానందరెడ్డి, గౌరుచరితారెడ్డిలు పార్టీలు మారుతున్నారని అసత్యప్రచారాలకు తెరలేపారని, అలాంటి ప్రచారాలను నమ్మవద్దన్నారు. ప్రజల్లో టీడీపీకి అపూర్వ ఆదరణ ఉందని, రాబోయేది టీడీపీ ప్రభుత్వమేనని, చంద్రబాబునాయుడు మళ్లీ ముఖ్యమంత్రి అవుతారన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జయసూర్య, భాస్కర్‌రెడ్డి, గిరీష్‌రెడ్డి, లాయర్ జాకీర్ పాల్గొన్నారు.

## గ్రామ స్వరాజ్యం వాలంటరీ వ్యవస్థతో సహకారం..

**ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్**



**డోన్,మేజర్ న్యూస్:** మహాత్ముడు జాతిపిత గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం వాలంటరీ వ్యవస్థతో సాకారమైందని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ స్పష్టం చేశారు. శుక్రవారం పట్టణంలోని సాయి ఫంక్షన్ హాల్‌లో విశిష్ట సేవలందించిన వాలంటీర్లను సత్కరించే వాలంటీర్లకు వందనం కార్యక్రమానికి ఆర్థిక మంత్రి బుగ్గన ,జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. డోను, బేతంచర్ల ప్యాపిలి మండలాలలో ఉత్తమ సేవలందించిన వాలంటీర్లకు శాలువాలతో సత్కరించి ప్రభుత్వం ప్రకటించిన ప్రోత్సాహకాలను ఆర్థిక మంత్రి బుగ్గన జడ్పీ చైర్మన్ పాపిరెడ్డి ల చేతుల మీదగా అందజేశారు .ఈ సందర్భంగా బుగ్గన మాట్లాడుతూ ఎటువంటి అవినీతికి తావు లేకుండా స్వచ్ఛందంగా ప్రజలకు వాలంటీర్లు అందజేస్తున్న సేవలు విశిష్టమైనవని ఆయన కొనియాడారు .కుల, మత, ప్రాంతాలకు అతీతంగా సేవలందిస్తున్న వాలంటీర్లపై ప్రతిపక్ష టిడిపి కక్ష పెంచుకోవడం దుర్మార్గమని అన్నారు. వాలంటీర్లు ఏమైనా జన్మభూమి కమిటీల మాదిరి లంచాలు తీసుకున్నారా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ టీ ఈ చిన్న కేశవయ్య గౌడ్, డోను ,బేతంచర్ల ఎంపీపీలు రేగటి రాజశేఖర్ రెడ్డి, బుగ్గన నాగభూషణం రెడ్డి, డోను, బేతంచర్ల మున్సిపల్ చైర్మన్ లు సప్తశైల రాజేష్, చలం రెడ్డి, మద్దిలేటి స్వామి ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ రామచంద్రుడు, ప్యాపిలి జడ్పిటిసి బో రెడ్డి శ్రీరామ్ రెడ్డి, డోన్ మున్సిపల్ వైస్ చైర్మన్ లు కోట్రికే హరికిషన్ ,జాకీర్ హుస్సేన్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లంపల్లి రామచంద్రుడు, కౌన్సిలర్లు టి ఈ దినేష్ గౌడ్, ఉమామహేశ్వరి, మున్సిపల్ కమిషనర్ జయరాం తదితరులు పాల్గొన్నారు.

## నవరత్నాలు..పేదలందరికీ ఇళ్లు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నవరత్నాలు–పేదలందరికీ ఇళ్లు కార్యక్రమం కింద పేదల పేరిట రిజిస్టర్ చేసిన 8వేల ఇళ్ళ పట్టాలను కలెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. శుక్రవారం ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నిరుపేదలకు రిజిస్టర్ చేసిన ఇంటి స్థలం మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి శ్రీనివాసులు, ఎంఎస్ఎంఈ రాష్ట్ర డైరెక్టర్ ఖాజీ అబుల్‌కలాం తదితరులు ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు, ఎంఎస్ఎంఈ రాష్ట్ర డైరెక్టర్ ఖాజీ అబుల్ కలాం లబ్ధిదారులకు రిజిస్టర్ చేసిన ఇళ్ళ పట్టాల పత్రాలను మంజూరు చేశారు. ఈకార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి మల్లికార్జున రెడ్డి, తహశీల్దార్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.



ఇళ్ళ పట్టాలను పంపిణీ చేస్తున్న కలెక్టర్ శ్రీనివాసులు

# బిజెపి కార్యకర్తల జోలికి వస్తే తాట తీస్తా..భూమా కిషోర్ రెడ్డి

**ఆళ్లగడ్డ తాలూకా అభివృద్ధికి కట్టుబడి ఉన్నా**
**భూ కబ్జా, రౌడీయిజాన్ని, గుండాయి జాన్ని ప్రోత్సహించే ప్రసక్తే లేదు**



ప్రజా పోరు కార్యక్రమంలో మాట్లాడుతున్న భూమా కిషోర్ రెడ్డి

**ఆళ్లగడ్డ,మేజర్ న్యూస్ :** నియోజకవర్గం లోని బిజెపి కార్యకర్తల జోలికి వస్తే వారితాటతీస్తానని,భూకబ్జాదారులను, రౌడీయిజం, గుండాయి జాన్ని ప్రోత్సహించే ప్రసక్తేలేదని నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని తాలూకా బిజెపి బాధ్యులు భూమా కిషోర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాష్ట్ర బిజెపి పిలుపుమేరకు పట్టణంలో ప్రజా పోరు కార్యక్రమాన్ని ఆళ్లగడ్డ పట్టణంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనకు బిజెపి కార్యకర్తలు, అభిమానులు భారీ గజమాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాత బస్టాండ్ కూడలిలో తాలూకా బాధ్యులు భూమా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ నేను ఈ స్థాయిలో ఉన్నానంటే కార్యకర్తల బలమే అన్నారు. గత ఐదు సంవత్సరాల నుండి ప్రత్యర్థుల వల్ల, మా కుటుంబ సభ్యుల వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని మీ అందరూ ఇచ్చిన మనోధైర్యంతోనే ముందుకు సాగుతున్నానన్నారు. 2019లో తాను బిజెపిలో చేరి తిరిగి రాజకీయ రంగ ప్రవేశం చేశానన్నారు. ఆనాటి నుండి పల్లె బాటలో భాగంగా నియోజకవర్గంలో సమస్యలన్నింటినీ తెలుసుకోవడం జరిగిందన్నారు. 2024 శాసనసభకు జరిగే ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నానని ఆయన కోరారు. గ్రామపంచాయతీలో మౌలిక వసతులు కరువయ్యాయని సాగునీరు అందించే కెసి కెనాల్, తెలుగుగంగ ప్రధాన కాలువలకు లైనింగ్ లు పోయాయన్నారు. ఐదు సంవత్సరాలు అధికారంలో ఉన్న వైకాపా ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో విఫలమైందన్నారు. శిలాఫలకాలు వేసుకునేందుకే రోడ్లకు భూమి పూజ చేయించడం జరిగింది అన్నారు. ఎమ్మెల్యే ఇంటికి వెళ్లే దారి రోడ్డు తప్పా ఆళ్లగడ్డ పట్టణంలో రోడ్లు ఏర్పాటు చేయలేకపోయారని ఆయన విమర్శించారు. ఆళ్లగడ్డ నియోజకవర్గం లో సంవత్సరానికి 25 వేల ఉద్యోగాలు ఇప్పిస్తానని తాను కల్లబొల్లి మాటలు చెప్పనని, మనది వ్యవసాయ ప్రాంతం కాబట్టి సీడ్ కంపెనీలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తానన్నారు. నియోజకవర్గంలో రౌడీయిజాన్ని, గుండాయిజాన్ని ప్రోత్సహించనని, ఉక్కు భాగంతో అణగదొక్కుతానని ఆయన స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో నియోజకవర్గం ప్రశాంతంగా ఉండాలని తాను కోరుకుంటున్నారని అలాగని రెచ్చగొట్టి తన కార్యకర్తలపై దాడి చేస్తే తాట తీస్తానని ఆయన హెచ్చరించారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ఉమ్మడి అభ్యర్థిగా బిజెపి అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నానని, నన్ను అందరూ ఆశీర్వదించాలని ఆళ్లగడ్డ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తాలూకా బిజెపి నాయకులు బోరెడ్డి లక్ష్మిరెడ్డి, అంబటి మహేశ్వర్ రెడ్డి, నాగిరెడ్డి పల్లె శివశంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సరైన రోడ్లు లేవు కానీ జగన్ రెడ్డికి రెండు హెలికాప్టర్లు కావాలా..?



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బీసీ

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** రాష్ట్రంలో ప్రజలు సరైన రోడ్లు లేక ఇబ్బందులు పడుతుంటే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి మాత్రం రెండు హెలికాప్టర్లు కావాల్సి వచ్చిందా అని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి ప్రశ్నించారు. శుక్రవారంనాడు బనగానపల్లె పట్టణం లోని స్థానిక టీడీపీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ జగన్ రెడ్డి ప్రతి సభలోను పేదలు వర్సెస్ పెత్తందార్లు అని చెబుతున్నారని ఈ మాట మాట్లా డానికి వారికి కనీస అర్హత కూడా లేదన్నారు. ఓవైపు రాష్ట్రంలో అప్పులో ఊబిలో కూరుకుపోతుంటే ముఖ్యమంత్రి మాత్రం స్వప్రయోజనాల కోసం కోట్లు ఖర్చు చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి హోదాలో జగన్‌కు ఒక హెలికాప్టర్ ఉండగా రానున్న ఎన్నికల కాంపెయిన్‌కు ఉపయోగించుకునేందుకే భద్రత సాకుగా చూపి ప్రజల సొమ్ముతో హెలికాప్టర్‌ను లీజుకు తీసుకున్నారన్నారు. జగన్‌ను మించిన సంఘవిద్రోహ శక్తులు ఎవ్వరూ లేరని ఆయన ఆరోపించారు. ముఖ్యమంత్రి జగన్ 20కిలోమీటర్లకు కూడా హెలికాప్టర్లు వాడుతున్నాడని భద్రత సాకుతో రెండో హెలికాప్టర్‌ను ఉపయోగించుకొని ఒక్కో హెలికాప్టర్‌కు నెలకు 1.92కోట్లు లీజు చెల్లిస్తున్నారని మూడు నెలలకుగాను హెలికాప్టర్లకే 11.5కోట్లు చెల్లించాల్సి ఉందని ఈ అక్షరాల ప్రజాధనం దుర్వినియోగం చేయడమేనని మూడు నెలల్లో గద్దె దిగే జల్సారాయుడికి ఇవన్నీ అవసరమా అని ఆయన ప్రశ్నించారు.

# వైకాపాను సాగనంపేందుకు ప్రజలు సిద్ధం

**డోన్ టిడిపి ఇంఛార్జీ మన్నె ధర్మవరం సుబ్బారెడ్డి**

**ప్యాపలి మేజర్ న్యూస్ :** రానున్న సార్వత్రిక ఎన్నికలలో వైకాపాను ఓడించి టిడిపిని అధికారంలో తెచ్చేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని డోన్ టిడిపి ఇన్చార్జ్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి అన్నారు. శుక్రవారం 8వ వార్డులో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని పట్టణ అధ్యక్షుడు బూసెట్టి చిన్న సుంకయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. టిడిపి అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాలను అమలుచేస్తామన్నారు. ప్యాపిలి పట్టణ ప్రజలకు ఒకటిన్నర సెంటు ప్లాట్ ఇచ్చి తీరుతామన్నారు ఇందులో ఎలాంటి సందేహం లేదన్నారు.త్రాగునీటి సమస్య ఇంటి పట్టాల పంపిణీలో అన్యాయం జరిగిందని ఎనిమిదో వార్డులో ప్రజలు సుబ్బారెడ్డి దృష్టికి తీసుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మురళీ కృష్ణ గౌడ్, క్లస్టర్ ఇంచార్జ్ ఆర్ ఈ రాఘవేంద్ర, యువ నాయకులు



గౌతమ్‌రెడ్డి, గడ్డం అంకిరెడ్డి, రామ్మోహన్ యాదవ్, గండికోట పెద్ద రామాంజనేయులు, కొంగనపల్లి మధు, పూజారి శివ కిషోర్, ధనం మధు,బోరెడ్డి అభిలాష్ రెడ్డి, మౌలాలి రెడ్డి, ప్రతాప్ రెడ్డి, బాల్ రెడ్డి, మల్లికార్జున, ఎస్కేవలి, బ్యాంకు శీను, పోదొడ్డి చిన్న పుల్లారెడ్డి, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మన్న ..ఎన్నికల శంఖారావం- మాజీ ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారం

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి ఎన్నికల శంఖారావాన్ని పూరించారు. దేవుడి మూలైన 6వ వార్డు నుంచి ఆయన ఇంటింటి ప్రచారాన్ని మొదలు పెట్టారు. ముందుగా పార్టీ కార్యాలయం నుంచి ఆయన బైక్ ర్యాలీని నిర్వహించారు. 6వ వార్డు ఇన్‌చార్జి పల్లె వెంకట సుబ్బయ్య ఇంట్లో కొద్దిసేపు పాత్రికేయులతో మాట్లాడారు. చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేయడమే లక్ష్యమన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే అమలు చేసే సూపర్ సిక్స్ పథకాలను విస్తృతంగా ప్రచారం చేపట్టేందుకు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీకి ఓటు వేసేలా చైతన్యం తీసుకొని వస్తున్నామన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రజల మద్దతు కోరుతున్నామన్నారు. ఎన్నికల సమయంలో ప్రచారం చేసుకునే నాయకుల కన్నా కష్ట సుఖాల్లో ప్రజల వెంట ఉంటూ పార్టీ కోసం పోరాడే నాయకుడికి మద్దతు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్తున్నామన్నారు. ప్రభుత్వ మోసాన్ని, ధరల పెరుగుదల అంశాన్ని ప్రజలకు వివరిస్తున్నామన్నారు. రాబోయేది టీడీపీ ప్రభుత్వమని జగన్ ప్రభుత్వం బంగాళాఖాతంలో కలసిపోతుందన్నారు. అనంతరం ఆయన ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఆయన వెంట జనసేన నాయకులు రాచమడుగు సుందర్, గురు, చంద్, మాజీ కౌన్సిలర్లు, కౌన్సిలర్లు, పట్టణ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, బిసినాయకులు పాల్గొన్నారు.



సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తున్న దృశ్యం

# శ్రీరామరాజ్యం రావాలి..రాక్షసపాలన పోవాలి

**– కోడిగుడ్లను సైతం వదలని నికృష్టుడు జగన్ – బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు**



మండలంలో పర్యటిస్తున్న అభిరుచి మధు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ప్రజలు శాంతిగా బతకాలంటే శ్రీరామ రాజ్యం రావాలని...రాక్షసపాలనకు చరమగీతం పాడాలని నంద్యాల బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు అన్నారు. శుక్రవారం మండలం లోని గుంతనాల, మిట్నాల, పుసులూరు, పాండురంగాపురం, బాపూజీనగర్, చాపిరేవుల, ఆటోనగర్, వెంకటేశ్వరపురం గ్రామాల్లో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు రామరాజ్యం కావాలని...రాక్షసపాలన నుంచి విముక్తి కోరుకుంటున్నారని అన్నారు. వైయస్ జగన్మోహన్‌రెడ్డి కోడిగడ్లను సైతం వదలక తన బొమ్మలు వేసుకున్న నికృష్ణుడు, నీచుడు అన్నారు. రాజధాని లేని రాష్ట్రంగా చేసి పైపెచ్చు ఒక్క రాజధాని కట్టలేని జగన్ మూడు రాజధానులు కడతాడని చెప్పడం పిచ్చి తుగ్లక్ చేష్టలే అన్నారు. రాముడి విగ్రహ ప్రతిష్టకు రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో ఇంటిపైనా జెండాలు పెట్టారని రామరాజ్యం కావాలన్నదే ప్రజల అభిమతం అన్నారు. బీజేపీ ప్రభుత్వంలోనే ప్రజలకు అవసరమయ్యే మౌళిక వసతులు తాగునీరు, లైట్లు, రోడ్లు, కాల్వలు, ఉచిత గ్యాస్, పింఛన్లు, ఉచిత బియ్యం అందించారన్నారు. శిల్పాప కుటుంబ వారంలో ఒక్కరోజు వచ్చి హడావుడి చేసి ఫోటోలకు ఫోజులు తప్ప గ్రామాల్లో అభివృద్ధి చేయలేదన్నారు. మద్యపాన నిషేదం లేదు...జాబ్ క్యాలెండర్ లేదు యువతకు ఉద్యోగాలు లేవు దేశ సౌభాగ్యం కోరుకొనేది ఒక్క బీజేపీ ప్రభుత్వమని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో 56కార్పొరేషన్లు పేరుకే పెట్టారు కాని ఒక్క కార్పొరేషన్‌లో ఒక్క రూపాయి లేదన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే రామరాజ్యం చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో ప్రసాదరావు, శివనరసింహ, ఉపేంద్ర, కశెట్టి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పేదల పక్షపాతి కాదు పెత్తందారి

**– టీడీపీ కర్నూలు పార్లమెంటు అధ్యక్షుడు బీటీనాయుడు**



మాట్లాడుతున్న బీటీనాయుడు

**కర్నూలు,మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షపాతి కాదని, ముమ్మాటికి పెత్తందారే అని కర్నూలు పార్లమెం టీడీపీ అధ్యక్షుడు బీటీ నాయుడు అన్నారు. శుక్రవారం నగరంలోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గడిచిన ఐదేళ్ల పాలనలో తన చేతికానితనం వల్ల రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేశాడన్నారు. ఊకదంపుడు ఉపన్యాసాలతో ప్రజలను మోసం చేస్తున్నాడన్నారు. జగన్ ప్రజల సొమ్మును తన సొమ్ముగా వాడుకుంటున్నారన్నారు. 20కిలోమీటర్ల దూరానికి కూడా హెలికాప్టర్‌లో వెళ్లడం దారుణమన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజల కోసం నిరంతరం శ్రమించే విజన్ ఉన్న నాయకుడు నారా చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రి చేసుకుందామన్నారు.

# క్రీడలతో మానసిక ఒత్తిడి దూరం



బెల్టులు అందజేస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్ న్యూస్ :** నిత్యం క్రీడలు ఆడటం వల్ల విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా చదువుల్లో రాణిస్తారని ప్రిన్సిపాల్ మహమ్మద్ అల్తాఫ్ అన్నారు. తైక్వాండో బెల్ట్ గ్రేడింగ్ ఎంపిక పోటీల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ఏజీఎం రమేష్ కుమార్ ఆదేశాల మేరకు స్థానిక మాధవనగర్‌లోని నారాయణ పాఠశాలలో శుక్రవారం అభినందన సభ నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ క్రీడలు ప్రతిరోజు సాధన చేస్తే శారీరక ధృఢత్వం పొంది ఆటలపై ఆసక్తి పెంచుకుంటారన్నారు. గ్రేడింగ్ పోటీల్లో నారాయణ విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శించి ఎల్లో బెల్ట్, గ్రీన్ బెల్టులు సాధించిన విద్యార్థులకు బెల్ట్‌లను ప్రిన్సిపాల్ చేతుల మీదుగా అందజేశబూరు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ దుర్గాలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ నాగేశ్వరి, రాధమేఘన, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అవుకులో జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్ – 2 కార్యక్రమము



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**అవుకుమేజర్,న్యూస్ః** అవుకు మండలం అవుకు మండలపరిషత్ కార్యాలయంలో అవుకు ఒకటవ గ్రామ సచివాలయ పరిధిలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్ - 2 కార్యక్రమమును అవుకు మండల పరిషత్ అద్యక్షులు శ్రీ చల్లా రాజశేఖర్ రెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా అవుకు ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజారోగ్య సంరక్షణకు సీఎం వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి విప్లవాత్మక అడుగులు వేస్తున్నారని జగనన్న ఆరోగ్య సురక్ష ద్వార మొదటి విడతలో ఊరువాడా ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు నిర్వహించి వైద్య పరీక్షలు చేసి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను గుర్తించారు. ఇప్పుడు ఫేజ్ -2లో ఇంటి వద్దకే ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీరాజ్ ఎవొ అశ్విన్ కుమార్, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, ఇతర ప్రజా ప్రతినిధులుమరియు మున్సిపల్ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య రాకుండా చర్యలు చేపట్టండి

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** వేసవికాలంలో తాగునీటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘువేంద్ర కోరారు. శుక్రవారం నగరంలోని మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో మేనేజన్ చిన్నరాముడుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నగరూరు రాఘువేంద్ర మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలోని 52వార్డుల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. సుంకేసుల రిజర్వాయర్ నుంచి సమ్మర్ స్టోరేజీ వరకు చేపట్టిన మంచినీటి పైప్‌లైన్ల పనులు త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలోని వార్డుల్లో పైప్‌లైన్‌లు లీకేజీలు ఉన్నాయని, వాటిని సరిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

# టీడీపీ హయాంలోనే గిరిజనతండాలు అభివృద్ధి


మాట్లాడుతున్న కేఈ శ్యామ్‌కుమార్

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** టీడీపీ హయాంలోనే గిరిజనతాండలు అభివృద్ధి చెందాయని టీడీపీ ఇన్‌చార్జి కేఈ శ్యామ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సూర్యతాండ, మీటేతాండ, బాటతాండలలో బాబుష్యూరిటీ–భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సదర్భంగా సర్పంచ్ శంకరమ్మ, సర్పంచ్ సలహాదారుడు శంకర్‌నాయక్, మాజీ ఉపసర్పంచ్ రామునాయక్, టీడీపీ నాయకులు తిరుపాల్‌నాయక్, లక్ష్మణ్‌నాయక్ కేఈ శ్యామ్‌కుమార్‌కు ఘనస్వాగతం పలికారు. అనంతరం కేఈ శ్యామ్‌కుమార్ ఆయా తాండల్లో తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలను పరిష్కరిస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని ప్రజలు ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు, టీడీపీ నాయకులు తుగ్గలి నాగేంద్ర, తిరుపాల్‌నాయుడు, రాతన ఈరమ్మ, అప్పవేణు, నీలాప్రసాద్, నీలమనోహర్, శ్రీనివాసగౌడ్, బీసీ వెంకటస్వామి, చంద్రశేఖర్‌యాదవ్, మాజీ సర్పంచ్ కడమకుంట్ల పక్కీరప్ప, కొట్టాల వెంకటరమణచౌదరి పాల్గొన్నారు.

# పోలీసులను తక్షణమే సస్పెండ్ చేయాలి

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** లక్ష్మిశిరీష బాధిత కుటుంబంపై దాడి చేసిన పోలీసులను తక్షణమే సస్పెండ్ చేసి అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని గిరిజన సంఘాల నాయకులు కైలాష్ నాయక్, రామచంద్ర నాయక్, రాజు నాయక్‌లు మండిపడ్డారు. శుక్రవారం నగరంఓలని కలెక్టర్ కార్యాలయం గాంధీ విగ్రహం వద్ద గిరిజన సంఘాలు సంయుక్తంగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్ష్మిశిరీష కుటుంబ సభ్యులపై 3వ పట్టణ సీఐ పరుష పదజాలతో దూషిస్తూ తన సిబ్బందితో దాడులు చేసి కొట్టడం హేయమైన చర్య అన్నారు. సమస్యలు పరిష్కరించాల్సిన పోలీసులే ఇలాంటి ఘటనలకు పాల్పడటం సరైంది కాదన్నారు. ఈ నేపథ్యంలో నిరసన కార్యక్రమం వద్దకు 4వ పట్టణ సీఐ శంకరయ్య వచ్చి నిరసనకారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కర్నూలు డీఎస్పీ విజయశేఖర్ నిరసనకారులతో చర్చించి తన కార్యాలయాన్ని పిలిపించుకున్నారు. ఘటన వివరాలను ఉన్నతస్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన న్యాయం చేకూరేలా తగు చర్యలు తీసుకుంటామని డీఎస్పీ హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.


మాట్లాడుతున్న గిరిజన సంఘాల నాయకులు

# మహిళా ఆర్థిక స్వావలంబనే ప్రభుత్వ ధ్యేయం

## – కుడా చైర్మెన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, కోడుమూరు ఇన్‌ఛార్జీ ఆదిమూలపు సతీష్

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** ప్రతి మహిళా ఆర్థిక స్వావలంబన సాధించడమే వైసీపీ ప్రభుత్వ ధ్యేయమని వైసీపీ కోడుమూరు నియోజవర్గ సమన్వయకర్త, కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, కోడుమూరు ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సతీష్ అన్నారు. సి.బెళగల్ మండల కేంద్రంలో పొదుపు మహిళలకు వైఎస్సార్ ఆసరా కార్యక్రమం నిర్వహించారు. మండలంలో సుమారు 813సంఘాలకు రూ.4.71కోట్ల మెగా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం రైతులను, మహిళలను దారుణంగా మోసం చేసిందన్నారు. సీఎం జగన్ తన పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చారన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌ను మళ్లీ సీఎం చేసుకుందామన్నారు. అనంతరం మహిళలు సీఎం చిత్రపటానికి పాలాభిషేం నిర్వహించారు. మండలంలోని వాలంటీర్లకు సన్మాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో ఎ ంపీడీవో శ్రీనివాసులు, ఎంపీపీ మునెప్ప, సి.బెళగల్ సర్పంచ్ పాండురంగన్న, వైసీపీ మండల కన్వీనర్ సోమశేఖర్‌రెడ్డి, వెంకటేష్, మార్కెట్‌యార్డు డైరెక్టర్ ఎస్‌ఎం.బాష, టీజీ వె ంకటేష్, సర్పంచులు దస్తగిరి, ఇమ్మానియేలు, మహబూబ్‌బాష, కర్నూలు జడ్పీటీసీ ప్రసన్నకుమార్, పోలకల్ ప్రభాకర్‌రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ తులసిరెడ్డ, గూడూరు జడ్పీటీసీ తులసిరెడ్డి, బురాన్‌దొడ్డి రాజశేఖర్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, కంపాడు కరుణాకర్‌రెడ్డి, చిన్నకొండయ్య, ఎంఎంఎస్ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, ఏపీఎం వెంకటస్వామి, మద్దిలేటి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మహిళలకు చెక్కు అందజేస్తున్న దృశ్యం

# మనందరికీ అండ కాంగ్రెస్ జెండా

## – రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు దాదాగాంధీ


మాట్లాడుతున్న దాదా గాంధీ

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** మనందరికీ అండ కాంగ్రెస్ జెండా అని రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు దాదాగాంధీ అన్నారు. శుక్రవారం నగరంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కర్నూలు జిల్లా ముస్లిం మెరర్టీ విభాగం ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమీక్ష సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా దాదాగాంధీ మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఈనెల 26వదదేఈన అనంతపురం జిల్లా నుంచి ఎన్నికల శంఖారావం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్ర పునర్నిర్మాణ సభను విజయంతం చేయాలని కోరారు. ఈ సభకు జాతీయ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ మల్లికార్జున ఖర్గే, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల, సీడబ్ల్యుసీ సభ్యులు రఘువీరారెడ్డి, గిడుగు రుద్రరాజు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి జిల్లాలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, అనుబంధ సంఘాల నాయకులు దామోదరం రాధాక్రిష్ణ, క్రాంతినాయుడు, కొత్తపేట మున్న, జిలానీబాష, రియాజుద్దీన్, షేక్‌నవీద్, షేక్‌ఖాజాహుసేన్, సుబ్రమణ్యం, షేక్‌ఖాద్రిపాష, వసీబాష, మిన్నెల్లాహుసేన్, వసీంఅన్వర్, ఓంప్రకాష్ పాల్గొన్నారు.

# భారీగా టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** మండలకేంద్రమైన ఓర్వకల్లుకు చెందిన వైసీపీ నాయకులు ఏసోబు ఆధ్వర్యంలో 200కుటుంబాలు, వైసీపీ 7వవార్డు మెంబర్ సతీష్ టీడీపీలో చేరారు. శుక్రవారం కర్నూలు నగరంలోని మాధవినగర్‌లో గౌరు దంపతుల స్వగృహంలో వారు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. మాజీ ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి, నందికొట్కూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డి, నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ వారికి పార్టీ కండువాలు పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ చేస్తున్న అవినీతి పాలన గురించి ప్రజలకు తెలిసిపోయిందని, అందుకే టీడీపీలో చేరుతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి టీడీపీ రావడం ఖాయమన్నారు. ఏసోబు, సతీష్, ఖాజాహుసేన్, షాషావలి, దావూద్‌హుసేన్, సుదర్శన్, సుమంత్, అనిల్‌కుమార్, అమృతరాజ్, సి.రాజు, శోభన్‌బాబు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మోహన్‌రెడ్డి, గోవిందరెడ్డి, లక్ష్మికాంతరెడ్డి, విశ్వేశ్వరరెడ్డి, పాలకొలను సుధాకర్‌రెడ్డి, కనమడకల సుధాకరయ్య, నాగరాజు, రామాంజనేయులు, మహబూబ్‌బాష, కాల్వ రజాక్‌బాష, అభిమన్యుడు, నన్నూరు విజయుడు పాల్గొన్నారు.


టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు

# అమ్మవారికి నేడు పట్టువస్త్రాల సమర్పణ

**కోడుమూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలో వెలసిన శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరి దేవి తిరుణాల సందర్భంగా అమ్మవారికి శనివారం పట్టువస్త్రాలను సమర్పించనున్నట్లు సర్పంచ్ భాగ్య రత్నమ్మ తెలిపారు. ప్రతి యేటా సర్పంచు తిరుణాల సందర్భంగా అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని అందులో భాగంగానే శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరి దేవికి పట్టు వస్త్రాలను సమర్పించనున్నట్లు సర్పంచ్ భాగ్య రత్నమ్మ తెలిపారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం నుండి పట్టు వస్త్రాలను మేళతాళాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి సమర్పించడం జరుగుతుందని ఈ కార్యక్రమం విజయవంతం చేయవలసిన బాధ్యత పట్టణంలోని ప్రజలందరికీ ఉందని ఆమె చెప్పారు. రాజకీయ నేతలు పట్టణంలో గల పెద్దలు, కుల సంఘాల పెద్దలు, గ్రామ ప్రజలు, వ్యాపారస్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించే కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు.

# వేసవిలో నీటి సమస్యను రానివ్వకండి : ఎంపీపీ

**బండిఆత్మకూరు, రూరల్ మేజర్‌న్యూస్ :** రానున్న వేసవి కాలంలో మండలంలోని గ్రామాలలో నీటి సమస్యను రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధ్యక్షులు బేరెడ్డి చిన్న సంజీవరెడ్డి మండలస్థాయి అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం కార్యాలయ ఏవో అనిత్‌ఖాన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీపీ మాట్లాడుతూ రానున్న వేసవికాలంలో గ్రామాలలో నీటి సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటూ ప్రజల దాహార్తి తీర్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. సర్వసభ్య సమావేశానికి మండలంలోని వివిధ శాఖల మండలస్థాయి అధికారులు తమతమ ప్రగతి నివేధికలతో హాజరయ్యారు. మండల పశువైద్య అధికారిని డాక్టర్ అనూష మాట్లాడుతూ పశవులన్నిటికి పశుభీమా పథకంచేయడం జరుగుతుందని తెలియజేశారు. కావున మండలంలోని పాడి రైతులందరూ పశుభీమా చేయించుకోవాలని ఆమె తెలిపారు. ఐసీడీయస్ సూపర్‌వైజర్ రమాదేవి మాట్లాడుతూ మండలంలోని అంగన్‌వాడి కేంద్రాలలో గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు ప్రభుత్వం నుండి వచ్చే గుడ్లు, పౌష్టిక ఆహార పదార్థాలను అందజేయడం జరుగుతుందన్నారు. వ్యవసాయ అధికారిని స్వాతి మాట్లాడుతూ మండలంలోని నాలుగు గ్రామాలలో జొన్నలు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంజరిగిందన్నారు. ఆయా గ్రామాలలో 70 శాతం వరకు కొనుగోలు చేసిన జొన్నలకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు రాగాల రమణ, ముంతల మధురాణి, జడ్పిటీసీ సభ్యురాలు బొరెడ్డి రామతులశమ్మ, సర్పంచ్ సంధ్య, పెద్దదేవలాపురం సర్పంచ్ పెద్దినేని పెద్దన్న, సంతజూటూరు సర్పంచ్ యలగల రామచంద్రుడు, జి.సిపాలెం ఉప సర్పంచ్ లింగారెడ్డి, డాక్టర్ రంజితకుమారి, హౌసింగ్ డిఇ సుంకిరెడ్డి, ఆర్‌డబ్ల్యుయస్ ఏఇ లక్ష్మినరసింహ, ఏపీయం రాజశేఖర్‌రెడ్డి, అబ్కారిశాఖ యస్ఐ సిద్ధార్థ్ తదితరులూ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సంజీవరెడ్డి

# గ్రామాల సమగ్రాభివృద్ధే జగనన్న ధ్యేయం

- బీటీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ
- వైఎస్ఆర్‌సీపీ కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త కుడా కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి
- కోడుమూరు నియోజకవర్గ ఇంఛార్జీ డాక్టర్ ఆదిమూలపు సతీష్





**కర్నూల్‌రూరల్, మేజర్‌న్యూస్ :** గ్రామాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే సీఎం వైఎస్ జగన్ ధ్యేయమని వైఎస్ఆర్‌సీపీ కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త, కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, కోడుమూరు నియోజవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ పేర్కొన్నారు. శుక్రవారం కర్నూలు మండలం పడిదంపాడు, పూడూరు, కోళ్ల బాపురం వరకు సుమారు 14కిలోమీటర్ల మేర రూ.11.60కోట్ల నిధులతో బీటి రోడ్డుకు వారు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పాలకుల పాపం ఇప్పటికీ పీడలా వెంటాడుతూనే ఉందన్నారు. రోడ్ల నిర్మాణం, మరమ్మతులపై నాటి టీడీపీ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చూపిందన్నారు. రోడ్ల నిర్మాణానికి కేటాయించిన నిధులను సైతం వివిధ పనులకు మళ్లించి, వాహనచోదకులకు కష్టాలను మిగిల్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. గద్దె దిగిపోతూ ఖజానా మొత్తం ఖాళీ చేసేసి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అస్తవ్యస్తం చేసింది. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఏవిధంగా పరిపాలిస్తారో చూస్తామంటూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా అప్పట్లో టీడీపీ నాయకులు కూడా తప్పుడు వ్యాఖ్యలు చేశారని గుర్తు చేశారు. అంతలోనే పులి మీద పుట్రలా కరోనా మహమ్మారి ప్రబలి ఆర్థిక వ్యవస్థను మరింత దెబ్బ తీసింది. ఇటువంటి ప్రతికూలతలకు ఎదురీదుతూ కష్టాల్లో ఉన్న ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తూనే... అభివృద్ధికి సైతం పెద్ద పీట వేస్తున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వం.. గతంలో పలు రోడ్లకు పూర్తి స్థాయిలో మరమ్మతులు చేసిందన్నారు. ఇప్పుడు తాజాగా మరిన్ని రోడ్ల నిర్మాణాలను చేపట్టడం శుభపరిణామమన్నారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. మహిళలు ఆర్థికగా బలోపేతం కావాలన్న ఉద్దేశంతో వైఎస్సార్ చేయూత,వైఎస్సార్ ఆసరా పథకాలు అమలు చేశారన్నారు. ఇన్ని పథకాలను అమలు చేసిన జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెంకటేశ్వరమ్మ, జెడ్పిటిసి ప్రసన్నకుమార్, వైస్ ఎంపీపీ నేహమియ, గూడూరు జడ్పిటిసి మౌలాలి, మండల కన్వీనర్ మహబూబ్ బాషా, ఎల్లమ్మ చైర్మన్ మహేష్‌రెడ్డి, సింగిల్‌విండో ప్రెసిడెంట్లు అమర్నాథరెడ్డి, శేషిరెడ్డి, వినయ్‌రెడ్డి, ఎంపీటీసీలు కృష్ణ, హనుమంతు, శేఖర్, రుద్రవరం సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఉల్చాల సర్పంచు విద్యాసాగర్, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు చక్రిధర్‌రెడ్డి, పంచలింగాల వెంకటేశ్వర్‌రెడ్డి, జి.వెంకటేశ్వర్లు, కురువ వెంకటేశ్వర్లు, చిన్న లక్ష్మన్న, బొజ్జన్న, పూడూరు మహేష్, ఆంజనేయగౌడ్, మిలటరి కాలనీ వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ అధ్యక్షులు ప్రసాద్, ఆదాం, ఎస్ఎస్సి సెక్రెటరీ భాస్కర్, అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వచ్చిన దరఖాస్తులను పరిష్కరిస్తున్నాం

### - జిల్లా కలెక్టర్ జి.సృజన



మాట్లాడుతున్న కలెక్టర్ జి.సృజన

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** ఓటర్ల జాబితాకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను పరిష్కరిస్తున్నామని, పారదర్శకంగా అన్ని విషయాలను రాజకీయ పార్టీలకు తెలియజేస్తున్నామని సీఈవోకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జి.సృజన వివరించారు. శుక్రవారం రాష్ట్ర చీఫ్ ఎలెక్టోరల్ ఆఫీసర్ ముఖేష్‌కుమార్‌మీనా విజయవాడ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లా కలెక్టర్లతో ఫార్మ్ డిస్పోజల్, ఎన్నికల సన్నద్ధత అంశాలపై సమావేశం నిర్వహించి ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధుకలు స్ట్రాంగ్ రూమ్ విషయాలు, ఎలక్షన్ కౌంటింగ్ సెంర్ల వివరాలు, వచ్చిన ఫిర్యాదుల వివరాలు, దినపత్రికల్లో వచ్చిన కథనాలపై తీసుకున్న చర్యలను వివరాలను ఎప్పటికప్పుడు తెలియజేస్తున్నామన్నారు. పాణ్యం నియోజకవర్గానికి సంబంధించిన రెండు మండలాలు పాణ్యం, గడివేముల నంద్యాల జిల్లాలో ఉన్నందున ఎన్నికల సిబ్బంది ఆ రెండు మండలాల నుంచి కూడా తీసుకునే ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు.

## రాష్ట్ర మేధావుల విభాగ కో-కన్వీనర్‌గా మండ్ల శ్రీనివాసులు



మండ్ల శ్రీనివాసులు

**కల్లూరు, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ నంద్యాల పార్లమెంటుకు మండ్ల శ్రీనివాసులును బీజేపీ ఎస్టీ మోర్చ రాష్ట్ర మేధావుల విభాగ కో-కన్వీనర్‌గానియమిస్తూ ఎస్టీ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు కురువ ఉమామహేశ్వరరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులను నంద్యాల పార్లమెంటు జిల్లా అధ్యక్షురాలు బైరెడ్డి శబరి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా మండ్ల శ్రీనివాసులు మాట్లాడుతూ బీజేపీతో గత 15ఏళ్లుగా వివిధ శాఖల్లో పనిచేసిన తనను పార్టీ గుర్తించి ఈ బాధ్యతను అప్పగించడం పట్ల ఆనందంగా ఉందన్నారు. ఈ పదవి తన బాధ్యతను మరింత పెంచిందన్నారు.

## మాంకాలమ్మ జాతరలో పాల్గొన్న గౌరు వెంకటరెడ్డి



పూజలు నిర్వహిస్తున్న గౌరు వెంకటరెడ్డి

**కల్లూరు, మేజర్‌న్యూస్:** కల్లూరు మండల పరిధిలోని దపపాడు గ్రామంలో శుక్రవారం జరిగిన శ్రీశ్రీశ్రీ మాంకాలమ్మ జాతర ఊరుదేవర మహోత్సవంలో నందికొట్కూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డి పాల్గొన్నారు. అమ్మవారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ పెరుగు పురుషోత్తంరెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు రామాంజనేయులు, మాజీ ఎంపీపీ వాకటి మాదేష్, మండల నాయకులు పుసులురు ప్రభాకర్‌రెడ్డి, తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌యాదవ్, దూపాడు లోకేష్, శేఖర్ వెంకటేష్, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కాసాని మహేష్‌గౌడ్, ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు ఫిరోజ్ పాల్గొన్నారు.

## గ్రూప్-2 పరీక్షల అభ్యర్థుల కోసం హెల్ప్ డెస్క్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** జిల్లా ఈ నెల 25వతేదీన ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం 1.00గంట వరకు గ్రూప్-2 పరీక్షలు నిర్వహిస్తున్న నేపథ్యంలో అభ్యర్థుల సౌకర్యం కోసం జిల్లా కలెక్టరేట్‌లో హెల్ప్‌డెస్క్‌తోపాటు కూడిన కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసిన జిల్లా కలెక్టర్ జి.సృజన తెలిపారు. జిల్లాలో 126పరీక్ష కేంద్రాల్లో గ్రూప్-2 పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కలెక్టరేట్‌లో హెల్ప్‌డెస్క్‌తో కూడిన కంట్రోల్ రూమ్‌లో 8886884766 ఈశ్వర్ డిసెక్షన్ జూనియర్ అసిస్టెంట్, 8142460214, శ్రీనివాసులు గ్రీవెన్స్ సెక్షన్ జూనియర్ అసిస్టెంట్, 08518-277305 ల్యాండ్‌లైన్ అందుబాటులో ఉంటుందన్నారు.

## రాతి దూలం విజేత బీరం బుల్స్

**దూపాడులో శ్రీశ్రీశ్రీ మాంకాలమ్మ జాతర అంతర్ రాష్ట్ర రైతు సంబరాలు**

**రాతిదూలం పోటీలలో పాల్గొన్న 14 జతల వృషభాలు**

**దుపాడు గ్రామ కమిటీ**



**కల్లూరు, మేజర్‌న్యూస్ :** కర్నూలు జిల్లా,కల్లూరు మండలం, దుపాడులో శుక్రవారం శ్రీశ్రీశ్రీ మాంకాలమ్మ జాతర పురస్కరించుకొని గ్రామ కమిటీ నాయకులు ఎం.నాగేశ్వర్ రెడ్డి, ఎం.గంగాధర్ రెడ్డి,ఎం.మనోహర్ రెడ్డి, బి.నారాయణ,బి.పెద్ద దాసన్న,బి. సూరి. బి.నాగన్న,బి.విష్ణుమూర్తి,బి. జగన్నాథంల ఆధ్వర్యంలో అంతః రాష్ట్ర స్థాయి రైతు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో న్యూ క్యాటగిరి విభాగంలో రాతిదూలం పోటీలకు 14 జతల వృషభరాజములు హాజరయ్యాయి. పోటీలకు మొదటి స్థానంలో నిలిచిన బీరం బుల్స్ వృషభరాజములకు బహుమతిగా కె వి.సుబ్బారెడ్డి విద్యాసంస్థల అధినేత కె.వి.సుబ్బారెడ్డి రూ.70వేలు, రెండవ స్థానంలో నిలిచిన బీరం బుల్స్ వృషభరాజములకు రెండవ బహుమతిగా అశోక్ మహిళా ఇంజినీరింగ్ కళాశాల అధినేత అశోక్ వర్ధన్ రెడ్డి రూ.60వేలు, మూడవ స్థానంలో నిలిచిన నాగర్ కర్నూల్ చెందిన అక్షత రెడ్డి వృషభరాజములకు మూడవ బహుమతిగా శ్రీశ్రీశ్రీ మహంకాలమ్మ గ్రామ కమిటీ రూ.50వేలు, నాలుగో స్థానంలో నిలిచిన ప్రకాశం జిల్లా యూఎస్ సార్ బుల్స్ వృషభరాజములకు నాల్గవ బహుమతిగా కల్లూరు,శ్రీనివాస నగర్,అరుణాచల గ్రీన్ సిటీ రూ.40వేలు, ఐదవ స్థానంలో నిలిచిన నంద్యాల జిల్లా కొచ్చి చెరువు రైతు లక్ష్మీ దేవమ్మ వృషభరాజములకు ఐదవ బహుమతిగా లక్ష్మీపురం మాజీ సర్పంచ్ వి.సత్యం రెడ్డి రూ.30వేలు, ఆరవ స్థానంలో నిలిచిన నంద్యాల జిల్లా వడ్ల రామాపురం రైతు లలిత్ కుమార్ వృషభరాజములకు ఆరవ బహుమతిగా కల్లూరు ఎస్టేట్,గాయత్రి హార్డ్ వేర్, మంచాల సుధాకర్ రెడ్డి రూ.20వేలు, ఏడవ స్థానంలో నిలిచిన గద్వాల జిల్లా రైతు రామాంజనేయులు వృషభరాజములకు ఏడవ బహుమతిగా కీ.శే.ఎన్.శివారెడ్డి జ్ఞాపకార్థం అతని కుమార్తె ఎం. మహేశ్వరమ్మ రూ.10వేలు ప్రకాశం వృషభరాజములకు రూ 5000 దాతలు అందచేశారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి ఎద్దుల జతకు కన్సొలేషన్ బహుమతిగా ఎం.నాగేశ్వర్ రెడ్డి,ఎం.గంగాధర్ రెడ్డి,ఎం.మనోహర్ రెడ్డి లు రూ.5వేలు అందచేశారు.ఈ సందర్భంగా ఎం.నాగేశ్వర్ రెడ్డి,ఎం. సుధాకర్ రెడ్డిలు మాట్లాడారు. గ్రామఐక్యత కోసం గ్రామాల్లో ఇలాంటి జాతరలు జరుపుకోవడం ఎంతో అవసరం అన్నారు.ఈ ఉత్సవాలకు సహకరించిన గ్రామ ప్రజలు,విరాళం దాతలకు కృతజ్ఞతలు తెలియచేశారు. ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమం జరుపుకుంటున్నట్లు చెప్పారు.

## తిరుణాల సందర్భంగా జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు

**కోడుమూరు, మేజర్‌న్యూస్:** శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరిదేవి తిరుణాల సందర్భంగా కోడుమూరులో జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలను నిర్వహిస్తున్నట్లు జివిఆర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తైమూర్ భాష జివిఆర్ ఉన్నత పాఠశాల ఎస్ ఏ పి డి సురేంద్ర నాయుడు లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐఏఎస్ అధికారి ఇంతియాజ్ భాష ఆధ్వర్యంలో, కీర్తిశేషులు అల్లు గుండు సాహెబ్, కీర్తిశేషులు ఇస్మాయిల్ సాహెబ్ జ్ఞాపకార్థంగా ఈనెల 26న జివిఆర్ ఉన్నత పాఠశాల మైదానంలో ఉదయం 9 గంటలకు జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్నట్లు వారు తెలిపారు. గెలుపొందిన వారికి 20వేల రూపాయలను ప్రథమ బహుమతి దాత ఏఎండి అస్లాం (దుబాయ్) అందజేయనున్నట్లు అదే విధంగా ద్వితీయ బహుమతి ఓల్డ్ బట్ గోల్డ్ మెలోడీ దాత ఆధ్వర్యంలో 10 వేల రూపాయలను అందజేయనున్నట్లు, కీర్తిశేషులు సజ్జనగండ్ల నాగప్ప మరియు దానమ్మల కుమారుడు సజ్జనగాండ్ల మల్లికార్జున(యుయస్ఏ) తృతీయ బహుమతిగా 5 వేల రూపాయలను అందజేస్తారని చెప్పారు. జిల్లాస్థాయి వాలిబాల్ పోటీలలో పాల్గొనదలచిన టీమ్ ఎంట్రీ ఫీజు గా 500 రూపాయలు చెల్లించి పేరు నమోదు చేసుకోవాలని, క్రీడాకారులు నిర్ణీత సమయంలో మైదానంలోకి చేరుకోవాలని, అంపైర్ల నిర్ణయమే తుది నిర్ణయంగా ఉంటుందని, క్రీడాకారులకు భోజన సౌకర్యం ఏర్పాటు చేసినట్లు, పోటీలలో మార్పులు చేర్పులు చేయుటకు నిర్వాహకులదే పూర్తి నిర్ణయం ఉంటుందని నిర్వాహకులు తెలియజేశారు.

### జి.పుల్లారెడ్డి కళాశాలలో

## సామర్థ్య వికాసం ప్రారంభం



మాట్లాడుతున్న హేమచంద్రారెడ్డి




హేమచంద్రారెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కర్నూలు నగరంలోని జి.పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల 23వతేదీ నుంచి 25వతేదీ వరకు నిర్వహించనున్న ఏపీటీపీవో కన్సర్తిమ్, సామర్థ్య వికాస కార్యక్రమం-2024ను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఏపీఎస్‌సీహెచ్‌ఈ చైర్మన్ కె.హేమచంద్రరెడ్డి ముఖ్యఅతిథిగా హాజయ్యారు. ప్రముఖ కంపెనీల డైరెక్టర్లు, సీఈవోలు, హెచ్‌ఆర్ మేనేజర్లు పాల్గొన్నారు. సైంట్ కంపెనీ వ్యవస్థాపకులు పద్మశ్రీ బీవీఆర్.మోహన్‌రెడ్డి, సీసీసీ డిజిటల్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థపాకులు నాగవీర్, రాయలసీమ యూనివర్సిటీ వీసీ సుధీర్‌ప్రేమ్‌కుమార్ విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హేమచంద్రారెడ్డి విద్యార్థులను నేటి సమాజ స్థితికి సన్నద్ధం చేసే విధానాలు చక్కగా వివరించారు. అనంతరం హేమచంద్రారెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల ట్రైనింగ్, ప్లేస్‌మెంట్ మేనేజర్లు పాల్గొన్నారు.

సూర్య
శనివారం 24 ఫిబ్రవరి 2024

# ప్రజల గుండెల్లో సైకిల్ మాత్రమే ఉండాలి: టీజీ భరత్



ప్రజలకు అభివాదం చేస్తున్న టీజీ భరత్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** రానున్న ఎన్నికల్లో పోలింగ్ రోజు ప్రజలకు సైకిల్ గుర్తు, తాను మాత్రమే కనిపించాలని కర్నూలు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి టీజీ భరత్ అన్నారు. శుక్రవారం నగరంలో ఆయన రెండవ విడత సైకిల్‌యాత్ర చేపట్టారు. ఉస్మానియా కళాశాల సమీపంలోని టీజీ వెంకటేష్ మైనార్టీ షాదీఖానా వద్ద నుంచి యాత్ర ప్రారంభించి గుమ్మజ్‌లో ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కర్నూలులో తాను చేపట్టి సైకిల్‌యాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందన్నారు. కర్నూలులో ఎన్నో సమస్యలున్నాయన్నారు. తాగునీరు, డ్రైనేజీ, రోడుల్ల, విద్యుత్ స్తంబాలు, విద్యుత్‌షార్ట్‌సర్క్యూట్, ట్రాఫిక్, నిరుద్యోగ సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ పదేళ్లలో నగరం ఎంతో వెనుకబడిపోయిందన్నారు. తాను గెలిచాక ఈ సమస్యలన్నీ క్రమపద్ధతిలో పరిష్కరిస్తానన్నారు. ఈ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నామన్నారు. చంద్రబాబునాయుడు తీసుకవచ్చిన మేనిఫెస్టో ప్రజలందరికీ ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

**సైకిల్ యాత్ర సాగిందిలా :** టీజీ వెంకటేష్ మైనార్టీ షాదీఖానా వద్ద నుంచి ప్రారంభమైన టీజీ భరత్ సైకిల్ యాత్ర కెఎం హాస్పిటల్, పీలి మసీద్, గీతామందిరం, వన్‌టౌన్ పోలీసుస్టేషన్, కాళమ్మ గుడి, కుమ్మరిగేరి నాలుగు రస్తాలు, నిమిషాంబ గుడి, నూర్‌అహ్మద్ హోటల్, గడ్డ యూనివర్సల్ స్కూల్, మేడంవారి సత్రం, బేకార్‌కట్ట, పెద్దపడ ఖానా, బుధవారపేట బ్రిడ్జి, గుడ్‌షెప్పర్డ్ చర్చి, కనకదుర్గమ్మ ఆలయం, మహబూబ్‌సుబాని మసీద్, రాజ్‌విహార్ బ్రిడ్జి మీదుగా మౌర్య ఇన్ చేరుకుంది. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు, కార్పొరేటర్లు, కార్యకర్తలు, జనసేన అసెంబ్లీ ఇన్‌చార్జి అర్షద్ పాల్గొన్నారు.

# బీజేపీ,తెదేపాల మధ్య ఫ్లెక్సీ వివాదం

**పోలీసుల రంగ ప్రవేశంతో సద్దుమణిగిన వివాదం**




పాత బస్టాండ్లో మోహరించిన పోలీసులు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలో బిజెపి తెదేపాల ఫ్లెక్సీ వివాదం శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే ఆళ్లగడ్డ పాత బస్టాండ్‌లో బిజెపి ప్రజాపోరులో భాగంగా భూమా కిషోర్‌రెడ్డి ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బిజెపి కార్యకర్తలు ఫ్లెక్సీలు కట్టె కార్యక్రమంలో భాగం గా తెదేపా వారు కట్టిన చోట దాని పైనే బిజెపివారు ఫ్లెక్సీ కట్టే ప్రయత్నాలు చేస్తుండడంతో తెదేపా కార్యకర్తలు వారిని అడ్డగించడంతో ఇరుపార్టీల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. దీంతో పట్టణ సిఐ.రమేష్‌బాబు ఎస్ఐల బృందం హుటాహుటిన సంఘటన చేరుకొని వారిని చేయడంతో వివాదం సద్దుమణిగింది. ఇరుపార్టీల వారిని అక్కడి నుండి పంపించారు.

# పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు

**– జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్**

**నంద్యాల క్రైం, మేజర్‌న్యూస్ :**

నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్‌ఎండి ఫరూక్ అని టీడీపీ జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ అన్నారు. ఇందులో ఎలాంటి సందేహం కానీ, మార్పు కాదని ఉండదన్నారు. ఈ నెల 26న నంద్యాలలో జరుగనున్న బిసి మహాసభ కార్యకర్తల సన్నాహక సమావేశాన్ని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడారు. తెలుగుదేశం పార్టీకి చెందిన కొంత మంది వ్యక్తుల సొంత ప్రయోజనం కాదన్నారు. తెలుగుదేశం పార్టీకి నిస్వార్థంగా పని చేసే కార్యకర్తల పార్టీ అన్నారు. నంద్యాల ప్రజల కోసం గతంలో 10 వేల ఇళ్ళు కట్టించడం జరిగిందన్నారు. రోడ్ల విస్తరణ చేశామన్నారు. రూ. వందల కోట్లతో నంద్యాలను అభివృద్ధి చేశామన్నారు. ఇది ఒక వ్యక్తి కోసమో, ఒక కుటుంబం కోసమో కాదన్నారు. కేవలం నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించిన నంద్యాల ప్రజల కోసం అప్పటి ప్రభుత్వం అభివృద్ధి చేసిందన్నారు. చంద్రబాబు నాయుడు నంద్యాల జిల్లా నాయకుల సమక్షంలోనే ఫరూక్‌ను అభ్యర్థిగా ప్రకటించారని గుర్తు చేశారు. ఇందుకు ఏవి సుబ్బారెడ్డి, తాను, తులసిరెడ్డి, నంద్యాల జిల్లా టీడీపీ నాయకులు సాక్ష్యమన్నారు. ఇదే విషయాన్ని నారా లోకేష్ పలు సార్లు ధృవీకరించారన్నారు. నంద్యాలలో కొంత మంది నాయకులు తమ నాయకుడికి టిక్కెట్ రాలేదని అసంతృప్తితో ఉన్నారన్నారు. కార్యకర్తల్లో అయోమయం తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. ఎన్ని సమావేశాలు, ఎన్ని వార్డు పర్యటనలు చేసినా వృధా అవుతాయన్నారు. ఎన్‌ఎండి ఫరూక్ నాయకత్వంలోనే నంద్యాలలో టీడీపీ జెండాను ఎగుర వేసేలా కృషి చేస్తారన్నారు. పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు ఎవరూ పాల్పడినా ఎంతటివారైనా క్రమ శిక్షణ చర్యలు తప్పవన్నారు. శిల్పా 20 ఏళ్ళ కుటుంబ నియంత్రణ పాలనను అంత మొందించాలంటే ఫరూక్ నాయకత్వంలోనే సాధ్యమవుతుందన్నారు. ఈ సమావేశంలో నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్, రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్, తదితరులు ఉన్నారు.



సమావేశంలో పాత్రికేయులతో మాట్లాడుతున్న మల్లెల రాజశేఖర్

## భారత ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలి




సెంటినరీ హాల్‌లో అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్, ఎస్పీ

**నంద్యాలకల్చరల్,మేజర్‌న్యూస్ :** వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లను ప్రభావితం చేసే అశాలపై ఖచ్చితమైన నిఘా ఉంచి ప్రతి విషయాన్ని నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వైయస్సార్ సెంటినరీ హాలులో సాధారణ ఎన్నికలు–2024లో భాగంగా నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా ఎసీ రఘువీర్‌రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్ట్ మాట్లాడుతూ వచ్చే సాధారణ ఎన్నికల్లో ఎస్ఎస్టీ, వివిస్టీ, వివిటి, ఎంసిసి బృందాల అధికారుల పాత్ర కీలకమైందని, భారత ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాలను తు.చ తప్పకుండా విధులు నిర్వహించాలన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా బృందాలను ఏర్పాటు చేశామని, జిల్లాస్థాయిలో ఇస్తున్న శిక్షణ కార్యక్రమంలో పూర్తి అవగాహన పొంది ప్రతి సందేహాన్ని నివృత్తి చేసుకోవాలన్నారు. ప్రతి నియోజకవర్గంలో రిటర్నింగ్ అధికారి స్థాయిలో మరోసారి శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయ్యాక ఆయా టీంల అధికారులు అన్ని విధాల సన్నద్ధమై ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను కఠినంగా అమలు చేయాలన్నారు. నిరంతరం బృందాలు అప్రమత్తంగా ఉండి ఎక్కడా ఎలాంటి సమస్యలు రాకుండా చూసుకోవాలన్నారు. సివిజిల్ యాప్, ఎన్నికల సీజర్ మేనేజ్‌మెంట్ సిస్టం ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల్లో మద్యం, డబ్బు, ఇతర వస్తువులు రవాణా కాకుండా ఐటీ, ఎన్‌రోల్‌మెంట్ శాఖలు ప్రధానపాత్ర పోషిస్తాయన్నారు. జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ సాధారణ ఎన్నికల్లో శాంతిభద్రతలు పక్కాగా అమలుపరిచేందుకు ఎస్ఎస్టీ, ఇతర బృందాలు పోలీస్ శాఖకు సహకరించాలన్నారు. ఎన్నికల నియమావళి ప్రకారం ఎన్నికల నోటిఫికేషన్ నుంచి అమలులో ఉంటుందన్నారు. ఈశిక్షణ కార్యక్రమంలో డీఆర్వో పద్మజ, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

# తెరపై సూర్యనారాయణరెడ్డి..తెర వెనుక ఎవరూ..?

- **చక్రం తిప్పిన కీలక అధికారి–ప్రజాప్రతినిధి**
- **అధికార పక్షంలో ఒకరికి ముద్దు–మరొకరికి చేదు**
- **రెండు విభాగాల్లో రూ.లక్షల్లో చెల్లింపులు**
- **ఒకవైపు జీతాల పెంపు–మరోవైపు సాధారణ నిధుల వినియోగం**
- **అధికార – రాజకీయ యంత్రాంగం ఉక్కిరి బిక్కిరి**




నంద్యాల మున్సిపల్ కార్యాలయం

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** నంద్యాల మున్సిపాలిటీలో అత్యవసర పనుల్లో సాధారణ నిధుల వినియోగంలో కాంట్రాక్టర్ సూర్యనారాయణరెడ్డి పేరు తెరపై కనిపిస్తోంది. మున్సిపల్ కౌన్సిల్ అనుమతి లేకుండా రూ.లక్షల్లో సాధారణ నిధుల చెల్లింపులో తెర వెనుక ఎవరూ? కథ నడిపించారన్నది జిల్లా కేంద్రంలో హట్ టాపిక్‌గా మారింది. నంద్యాల మున్సిపాలిటీలో ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణ కాంట్రాక్టర్ సూర్యనారాయణరెడ్డి, అత్యవసర పనులకు కాంట్రాక్టర్ సూర్యనారాయణరెడ్డి పేరునే ప్రతిపాదించడంలో మున్సిపల్ కీలక అధికారి ఒకరు చక్రం తిప్పినట్లు తెలుస్తోంది. మరో వైపు మున్సిపల్ కీలక ప్రజాప్రతినిధి ఒకరు ఆమోద ముద్రవేసినట్లుగా తెలుస్తోంది. అధికార పార్టీ ద్వితీయ శ్రేణి నాయకుల్లో ఒకరికి కాం ట్రాక్టర్ సూర్యనారాయణరెడ్డి ముద్దు అయితే అదే పార్టీలోని ద్వితీయ శ్రేణి నాయకుల్లో మరొకరి చేదు అయ్యారు. నంద్యాల మున్సిపాలిటిలోని రెండు విభాగాల్లో కాంట్రాక్టర్‌కు రూ. లక్షల్లో చెల్లింపులు జరిగిపోయాయి. ఒకవైపు జీతాల పెంపు అంశం, మరో వైపు సాధారణ నిధుల వినియోగం అధికార–రాజకీయ యంత్రాంగాన్ని ఉక్కిరిబిక్కిరిచేస్తోంది. అధికార యంత్రాంగం పరిస్థితి ముందు నుయ్యి వెనుక గొయ్యి అన్న చందంగా మారింది. కాంట్రాక్టర్ సూర్యనారాయణ తెర వెనుక ఎవరూ ఉన్నారన్నదానిపై సర్వత్రా చర్చ సాగుతున్న నేపథ్యంలో మేజర్‌న్యూస్ అందిస్తున్న కథనం ఇది..

నంద్యాల మున్సిపాలిటిలో సాధారణ నిధుల వినియోగం దుమారాన్ని రేపుతుంది. అధికార, రాజకీయ యంత్రాంగంలో పొరుగు నియోజకవర్గానికి చెందిన కాంట్రాక్టర్ సూర్యనారాయణరెడ్డి కేంద్ర బిందువుగా మారారు. తెరపైకి సూర్యనారాయణరెడ్డి పేరు వినిపిస్తుంది. కాంట్రాక్టర్ వెనుక ఎవరు ఉన్నారన్నదాని పై అధికార యంత్రాంగంలో చర్చ సాగుతుంది. కాంట్రాక్టర్‌కు బిల్లుల చెల్లింపులో కీలక అధికారి ఒకరు కీ రోల్ ప్రదర్శించినట్లు తెలుస్తోంది. అధికార పార్టీలో సూర్యనారాయణరెడ్డి అంశం ద్వితీయ శ్రేణిలోని ఇద్దరు నాయకుల మధ్య చిచ్చును రాజేసినట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. మున్సిపల్ కౌన్సిల్ అనుమతి తీసుకోకుండా సాధారణ నిధుల నుంచి రూ. లక్షల్లో చెల్లింపులు జరిపే ధైర్యం ఎవరు ఇచ్చారన్నది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. నంద్యాల మున్సిపా లిటి నిర్వహించిన ప్రభుత్వ కార్యక్ర మాలైన జగనన్న సురక్ష, జగనన్న ఆరోగ్య సురక్ష, పల్లెకు, వార్డుకు పోదాం, ఆడుదాం ఆంధ్రా వంటివన్ని ఆయనకే అప్పగించడంలో అంతర్యం ఏమిటన్నది ఇప్పుడు చర్చకు దారి తీసింది. సూర్య దిన పత్రికలో ఇంతకీ ఎవరీ సూర్యనారా యణరెడ్డి అన్న శీర్షికన అందించిన కథనం ..



నంద్యాల మున్సిపాలిటి లో చర్చనీయాంశంగా మారి ంది. మున్సిపాలిటిలోని పబ్లిక్ హెల్త్, వాటర్ వర్క్స్ విభా గాల్లో కాంట్రాక్టర్ సూర్య నారాయణరెడ్డి రూ. లక్షల్లో పనులు టెండర్లు లేకుండా చేశారు. ఇంజనీరింగ్ విభాగంలోని మరో ఇద్దరు ఇంజ నీర్లు కాంట్రాక్టర్ సూర్యనారాయణరెడ్డిని ప్రక్కన పెట్టినట్లు తెలుస్తోంది. చివరి ప్రభుత్వ కార్యక్రమమైన ఆడుదాం ఆంధ్రాను ఇద్దరు ఇంజనీర్‌లలో ఒకరు కీలక అధికారి ఒత్తిళ్ళతోనే సూర్యనారాయణరెడ్డికి నిర్వహణ బాధ్యతలను అప్పగించిన ట్లు తెలుస్తోంది. పబ్లిక్ హెల్త్, వాటర్ వర్క్స్ విభాగాల్లో ఇప్పటికే సుమారు రూ. 50 లక్షల దాకా చెల్లిం పులు జరిగాయి. మరో రూ. 8 లక్షలు వివిధ అత్యవసర పనుల చెల్లింపులు జరగాల్సిఉంది. జగనన్న ఆరోగ్య సురక్ష క్రింద రూ. 26 లక్షలు చెల్లింపులు జరపాలి. సాధారణ నిధుల వినియోగం అధికార పార్టీలో చిచ్చును రాజేశాయి. గత మున్సిపల్ కౌన్సిల్ సమావేశం లో నిధుల వినియోగం పై శ్వేతపత్రం విడుదల చేయాలని సాక్ష్యాత్తు మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ దేశం సులోచన డిమాండ్ చేశారు. ఇప్పటికే 20 రోజులు దాటినా అధికార యంత్రాం గం శ్వేత పత్రాన్ని విడుదల చేయకపోవడం దేశం సులోచన మరింత ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది. మున్సిపల్ సమావేశం తర్వాత అధికార యంత్రాంగం సెక్షన్ల వారిగా నిధుల వినియోగంపై సమాచారంతో నివేదికను రూపొందించే పనిలో నిమగ్నమైనట్లు తెలుస్తోంది. రానున్న మున్సిపల్ సమావేశంలో అధికార పార్టీ అధిష్టానం ఆదేశిస్తే ప్రవేశ పెట్టే అవకాశా లు ఉన్నాయి. నిధుల వినియోగంలో అధికార పార్టీలోని కీలక ప్రజా ప్రతినిధి ఒకరి భాగ స్వామ్యం ఉన్నట్లు ప్రచారం సాగుతున్న నేపథ్యంలో కౌన్సిల్ సమావేశంలో నివేదిక సమ ర్పిస్తే అధికార పార్టీ ఇరుకున పడే అవకాశాలు లేకపోలేద ని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా తీవ్ర అనారోగ్యంతో ఉండటంతో గత వారం రోజుల నుంచి మున్సిపల్ కార్యాలయానికి రాలేదని అధికార యంత్రాం గం చెబుతుంది. ఇప్పటికే జీతాల పెంపు అంశాన్ని సూర్య దినపత్రిక వెలుగులోకి తేవడంతో కలెక్టర్ శ్రీనివాసులు విచారణకు ఆదేశించిన విషయం పాఠకులకు విధితమే. మరో వైపు సాధారణ నిధుల వినియోగం మున్సిపాలిటి లోని కీలక ఉన్నతాధికారుల యంత్రాంగం నిశితంగా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తం మీద దేశం సులోచన ప్రస్థావించిన అంశాలు అధికార పార్టీని మరియు అధికార యంత్రాంగాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తుంది. మరి ఈ అంశం నుంచి అధికార పార్టీ ఎలా గట్టెక్కుతుందో వేచి చూడాలి.